
a *** hotel with 5 star comforts
D.R. UTTHAMA
HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
G.T.Road, Nellore - 524 003.(A.P)
Ph: 0861 - 2317777
email - druthamma@yahoo.co.in

Licenced to Post without Prepayment (PMG/VJ/PWPP/17/2009-11)

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు స్థాపితం: 1930 జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

Longest Living Newspaper in Telugu Journalism

సమీక్షణము

సంపుటి: 81 • సంచిక: 48 • 26-11-2010 శుక్రవారం • పేజీలు: 16 • విడి ప్రతి: రూ.5/-

లేజర్ చికిత్స
అత్యంత అధునాతన లేజర్ పరికరంతో చిగుళ్ళ వ్యాధులకు ప్రత్యేక చికిత్స
7గురు స్పెషలిస్టు డాక్టర్లు కలిగిన ఏకైక సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల.
రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు వారి కుటుంబసభ్యులకు రీయంబర్స్‌మెంట్ సదుపాయం.
డాక్టర్ జాజుల సురేష్‌కుమార్‌రెడ్డి, MDS
Professor, Endodontics
KDR సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల
పాగతోట, నెల్లూరు. ఫోన్: 2303300

ముళ్లకిరీటం ధరించిన నెల్లూరు అల్లుడు



కొత్త ముఖ్యమంత్రిగా నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి 25తేది మధ్యాహ్నం ప్రమాణ స్వీకారం చేశాడు. రాష్ట్రానికి ఆయన 16వ ముఖ్యమంత్రి. ఆ ఉన్నత పదవి సాధించిన పిన్న వయస్కులలో రెండవవాడు. రాజకీయాలలో కలిసొచ్చే కాలం వస్తే, పదవులు వెతుక్కొంటూ ఇంటికి వస్తాయనే నానుడిని నిజం చేశాడు కిరణ్‌కుమార్ రెడ్డి. పదవి కోసం చిన్నపాటి తాపత్రయం చూపలేదు. ఇల్లు వదలి బయటకు రాలేదు. ఢిల్లీ దేవతలకు సాగిలపడి మొక్కలేదు. ఎమ్మెల్యేలను కూడ గట్టి బలప్రదర్శన చేయలేదు. పత్రికలలో పేరు ప్రాయించుకోలేదు. కానీ ముఖ్య మంత్రి అయిపోయాడు. అది కలా నిజమా అని చేతి మీద గిచ్చుకొని చూసుకోవాల్సిన పరిస్థితి.

కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిత్వం రాష్ట్ర రాజకీయాలలో ఒక పరమాశ్చర్యకర పరిణామం. ఎప్పుడో కానీ జరగని అద్భుతం. రోశయ్య మార్పు జరిగితే కిరణ్‌కుమార్ రెడ్డికి అవకాశం రావచ్చు ననే వూహాగానాలు అక్కడక్కడా విన్పడుతుండిన మాట నిజం. అయితే వాటిని ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. కొత్త ముఖ్యమంత్రి తెలంగాణ ప్రాంతం నుంచే వస్తాడని, జైపాల్‌రెడ్డి వంటి వారికి అవకాశాలు హెచ్చు అని అందరూ భావించారు.

24తేది మధ్యాహ్నం రోశయ్య హఠాత్తుగా రాజీనామా చేసిన తర్వాత కూడా జైపాల్‌రెడ్డి పేరే ప్రముఖంగా విన్పించింది. ఢిల్లీలో ఆయన ఇల్లు నేతలతో కిటకిట లాడింది. ఒక దశలో జైపాల్ రెడ్డికి ప్రణబ్ ముఖర్జీ నుంచి పిలుపు రావడంతో, ఆయన అభ్యర్థిత్వం ఖరారైనట్లే భావించారు. రాజ్యసభ సభ్యుడు తిక్కవరపు సుబ్బరామ రెడ్డి వెంటనే పత్రికల వారిని కలిసి, రాష్ట్రంలో కీలక పాత్ర జైపాల్ రెడ్డిదే అని ప్రకటించివేశాడు కూడా. ఇంత జరుగుతున్నా కిరణ్ నోరు మెదపలేదు. గడప దాటి కాళ్లు బయట పెట్టలేదు. సిఎల్పీ సమావేశం జరిగే సమ

కొరవ 14వ పేజీలో


ESTD 1972
Dr. G. KONDAREDDY
Superspeciality Dental Hospital
Sankara Agraharam, Brindavanam, Nellore -1. ph : 0861 -2327235



Facilities in our Hospital
పలు వరుసలు హెచ్చు తగ్గులు ఫిక్స్‌డ్ క్లిప్స్ ద్వారా సరిచేయు విభాగము.
నోరు, దవడలు ముఖమునకు సంబంధించిన ఆపరేషన్ చేయు విభాగము.
పుచ్చిన పన్ను వీలైనంత వరకు తీయకుండా రూట్‌కెనాల్ ట్రీట్‌మెంట్ ద్వారా బాగుచేయు విభాగము.
సిరామిక్ మరియు మెటల్‌తో ఫిక్స్‌డ్ పళ్లు బిగించు విధానము.
లేజర్ ట్రీట్‌మెంట్ సదుపాయము కలదు
రంగుమారిన దంతములకు బ్లీచింగ్ సదుపాయము కలదు.
ఇంప్లాంట్ విధానముతో పూర్తి దంతములు ఫిక్స్ చేయుట.
మెటల్ & సిరామిక్ ల్యాబ్ కలదు.

39వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...

Dr. G.Madhan Mohan Reddy, M.D.S
Oral & Maxillofacial Surgeon
Dr. G.Divya Reddy, M.D.S
Orthodontist
Our Consulting Doctors
Dr. Safaz, M.D.S., - Prosthodontist & Inplantalogist
Dr. Pradeep Kumar, M.D.S., - Endodontist (Route Canal Specialist)

UK EDUCATION FAIR - 4th Dec 2010
Get spot admissions from some of the UK's best Universities for Jan 2011 Intake.
Get Counselling from the University Official's
Participating Universities : Middlesex University, University of Bedfordshire, Northumbria University, University of Central Lancashire, University of Bolton & Few more...
Venue : Hotel President's Inn, Near VRC, Nellore.
Timings : 10:30 am to 6:00 pm on 04-12-2010
Student's who enrol during the fair will be offered a laptop
Overseas Study Consultants Ltd.
Flat # 402, Dr. Anil Kumar Building, Near Sunday Market, Nellore
Ph:92480 48850, 92480 48852, 0861- 2304200
oscnlr@gmail.com, oscindia@yahoo.com

నీతికి పట్టాభిషేకం

బీహార్ శాసనసభ ఎన్నికలలో కొత్త చరిత్ర లిఖించాడు జనతాదళ్ నేత నితీష్‌కుమార్. 243 స్థానాలున్న సభలో నితీష్ నేతృత్వంలోని జనతాదళ్, బిజెపి కూటమి 206 స్థానాలను గెల్చుకొన్నది. దేశ చరిత్రలోనే ఇంత ఏకపక్షం ఎన్నిక మరొకటి లేదు. ముప్పై ఏళ్ల నాడు ప్రపంచంలోనే సంచలనం సృష్టించిన ఎన్టీఆర్ విజయం కూడా దీని ముందు పేలవమైనదిగా కన్పడుతున్నది. 15 ఏళ్ల పాటు బీహార్‌ను ఏకఛత్రాధిపత్యంగా ఏలడం తోపాటు, సమోసాలో ఆలూ కూర ఉన్నంత కాలం బీహార్‌లో లాలూ ఉంటాడనే నానుడి సృష్టించుకొన్న లాలుప్రసాద్ యాదవ్‌ను బీహార్ ఓటర్లు మట్టి కరిపించిన తీరు చూస్తుంటే వారి విజ్ఞత ఎంతగా పరిణితి చెందిందో అర్థమౌతుంది. నితీష్ ప్రభంజనం ముందు రాహుల్‌గాంధీ ప్రయోగం కూడా విఫలమైపోయింది. అసలే అంతంతమాత్రంగా వున్న కాంగ్రెస్ పార్టీ ఆ రాష్ట్రంలో ఉనికి లేకుండా పోయింది. కమ్యూనిస్టుల సంగతి చెప్పనే అవసరం లేదు. బీహార్ చరిత్ర పటంలో వారి చిరునామాకు స్థానం లేదు.

ఎన్నికల వ్యవస్థను భ్రష్ట పట్టించిన రాష్ట్రాలలో బీహార్‌ది అగ్రస్థానం. కుల ఘర్షణలు, గూండాల వీర విహారం, తుపాకుల మోత, మత విద్వేషాలు, కిడ్నాప్‌లు, పోలింగ్ కేంద్రాల స్వాధీనాలకు మారు పేరుగా ప్రసిద్ధికెక్కాయి అక్కడి ఎన్నికలు. దానితో రాజకీయ పార్టీలు కూడా గత ఇరవై ముప్పై ఏళ్లుగా ఈ అంశాల ప్రతిపాదికనే తమ వ్యూహాలను రచించుకొంటూ వస్తున్నాయి. అభ్యర్థుల ఎంపికకు కులము, మతము, గూండాయిజంలు మాత్రమే అర్హతలుగా పరిగణన అవుతున్నాయి. ఓటు బ్యాంక్ రాజకీయాలకు బీహార్ ప్రసిద్ధి చెందుతూ వస్తున్నది. ఈ నేపథ్యంలో నితీష్‌కుమార్ ఆనవాయితీకి భిన్నంగా సుపరిపాలన, అభివృద్ధి అనే రెండు అంశాల ప్రాతిపదికన జనం ముందుకు వెళ్లాడు. కుల మతాల ప్రస్తావన వదలి పెట్టి అభివృద్ధి మంత్రం ఒక్కటే జపించాడు. బీహార్ రాజకీయ నేపథ్యకోణం నుంచి చూస్తే ఇది చాలా పెద్ద సాహసం క్రింద లెక్క. అందువల్లనే లల్లూ ప్రసాద్ యాదవ్ నితీష్‌కుమార్‌ను చాలా తేలికగా తీసుకొన్నాడు. అభివృద్ధి మంత్రాలకు ఓట్ల చింతకాయలు రాలవనే ధీమాతో తనకలవాటైన పద్ధతిలో ఎన్నికల వ్యూహాలు రచించుకొన్నాడు. విజయం ఖాయమని ఆశ పడ్డాడు.

కానీ గత ఐదేళ్లుగా నితీష్ పరిపాలన బీహార్ ప్రజలకు చాలా కొత్తగా కన్పించింది. నీతికి, నిజాయితీకి ఒక ఉదాహరణగా నడిచిన నితీష్ వ్యవహారశైలి వారిని ఆకట్టుకొన్నది. బడికి వెళ్లే పిల్లలకు ఉచిత సైకిళ్ల వంటి పథకాలతో సగటు ప్రజల మనసులకు దగ్గరయ్యాడాయన. గూండాలు, రౌడీలను నిర్దాక్షిణ్యంగా అణిచి వేసి అరాచకానికి అలవాటు పడిన ప్రజలకు శాంతి భద్రతలంటే ఎట్లా వుంటాయో రుచి చూపించాడు. దానితో ఆయన పట్ల సాధారణ ప్రజలలో విశ్వాసం పెరిగింది. తనకు మరొక అవకాశం ఇస్తే బీహార్‌ను అరాచక రాజ్యం నుంచి అభివృద్ధి పథం వైపు నడిపిస్తానని నితీష్ కుమార్ చేసిన హామీని జనం నమ్మారు. ఓట్ల వర్షం కురిపించారు.

ఈ ఎన్నికల ఫలితాలను నీతికి, నిజాయితీకి ప్రజలు చేసిన పట్టాభిషేకంగా భావించాలి. తమను ప్రాణమున్న మనుషులుగా కాక, కులమతాలనే మురికి అంటించుకున్న ఓటు బ్యాంకులుగా మాత్రమే చూడడం అలవాటు చేసుకొన్న రాజకీయ వాదులకు బీహార్ ప్రజలు గట్టి గుణపాఠం నేర్పారు. నితీష్ ఎన్నికల భాగస్వామి బిజెపి అనే విషయం ఇక్కడ ప్రత్యేకంగా గమనించవలసిన అంశం. బిజెపికి ముస్లిములు ఓటు చేయరనే అభిప్రాయాన్ని కూడా బీహార్ ప్రజలు పటాపంచలు చేశారు. సుపరిపాలన అందించేవారు ఏ పార్టీ వారైనా పర్వాలేదనే రాజకీయ పరిణితిని ప్రదర్శించారు. లెక్కలేనన్ని కుంభకోణాలతో దేశమంతా అవినీతి కూపంగా మారిపోతున్న దురదృష్ట రాజకీయ వాతావరణంలో నితీష్ వంటి నిజాయితీపరులకు ప్రజల ఆదరణ లభించడం పెద్ద ఉపశమనం. ప్రజా జీవితంలో నీతి నియమాలనే పదార్థాలకు ఇంకా స్థానం మిగిలేవుందని నిరూపించిన బీహార్ ఓటర్లకు మనసారా అభినందనలు తెల్పుతున్నాము. నితీష్‌ను చూసి అయినా దేశంలోని రాజకీయ పార్టీలు, నాయకులు తమ పద్ధతులు మార్చుకొంటారని ఆశిద్దాం.

జమీన్‌రైతు

జనవాక్కు

అవినీతి రాజ్యమేలుతుంది!

దేశంలో అవినీతి రాజ్యమేలుతుంది. స్పెక్ట్రం – 2జి కుంభకోణంలో కమ్యూనికేషన్ల మంత్రి రాజా లక్షా 76వేల కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడ్డాడు. దేశ చరిత్రలోనే భారీ రాజకీయ దోపిడీ ఇది. మహారాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి అశోక్ చవాన్, మాజీ కేంద్ర మంత్రి శశిధరూర్, కామన్‌వెల్త్ క్రీడల నిర్వాహకుడు సురేష్ కల్మాడి, కర్నాటక ముఖ్యమంత్రి యడ్యూరప్పల అవినీతి కుంభకోణాలు ఇటీవల బయటపడ్డాయి. మన రాష్ట్రంలో జరిగిన, జరుగుతున్న అవినీతి కూడా శిశుపాలుడు చేసిన తప్పుల్లా పెరిగిపోతూనే వుంది. దేశంలో గుజరాత్, ఒరిస్సా, బీహార్ మినహా మిగతా రాష్ట్ర ముఖ్యమంత్రులందరి మీద ఏదో ఒక అవినీతి ఆరోపణలున్నాయి. మన్మోహన్‌సింగ్ లాంటి ఋజువర్తనుడైన ప్రధాని హయాంలో అవినీతి వేల కిలోమీటర్ల అశ్వచోదక శక్తితో పరుగెత్తడం విచారం. దేశాన్ని ఇక దేముడే రక్షించాలి.

వాస్తు రామచంద్ర నెల్లూరు

అధ్వాన్నంగా ఓటర్ల నమోదు ప్రక్రియ!

18 ఏళ్ల నిండిన పౌరులు ఓటర్లుగా నమోదవ్వను ఈ నెలలో దరఖాస్తు చేయవచ్చని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ప్రకటించారు. నెల్లూరు నగరంలో జూన్ 2010లో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం చేపట్టారు. రెండు పాస్ పోర్టు సైజు ఫోటోలతోపాటు, జనన ధృవీకరణ పత్రం జతచేసి ఎంతోమంది దరఖాస్తు చేసుకొన్నారు. వీరంతా ఓటర్ల లిస్టులో నమోదయ్యింది, లేనిది తెలియదు. ఫోటో ఓటరు కార్డులు అందించక పోవడం వల్ల మళ్లీ దరఖాస్తు చేయాలో వద్దో తెలియని పరిస్థితి. ఈ వ్యవహారమై జిల్లా కలెక్టర్ ఓ ప్రకటన చేస్తే బాగుంటుంది.

ఎం.శ్రీనివాసరావు నెల్లూరు

కులాలవారీగా జనాభా లెక్కలు ఘోరం!

ప్రజలంతా కలసి మెలసి వుండాలి. ఐకమత్యమే మహాబలం. కులమత భేదాలు వుండకూడదు. భారతీయులంతా ఒక్కటే అన్న నినాదాలు పోయాయి. ఇప్పుడు మతాలు, కులాలవారీగా జనాభా లెక్కల సేకరణకు ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. స్వాతంత్ర్యం వచ్చిన 60ఏళ్ల తర్వాత ఇప్పుడిప్పుడు అన్ని మతాలు, కులాల ప్రజలు కలసి జీవనం సాగిస్తున్నారు. ఈ తరుణంలో కులాలవారీగా జనాభా లెక్కలు పెను ప్రమాదాన్ని తెచ్చిపెడతాయి. దేశంలో కార్చిచ్చు రగిలిస్తాయి.

కె.హరినాథరావు చెన్నై

70 ఏళ్ల క్రితం ఈవారం

22-11-1940
పేజీలు : 16 వెల: అణా

నెల్లూరులో సత్యాగ్రహుల అరెస్ట్

ప్రతి దినము ఇండియాలో అనేక మంది సత్యాగ్రహం చేసి అరెస్టవుతున్నారు. నెల్లూరులో ఇప్పటికి నలుగురు మాత్రమరెస్టయిరి. మొదటివాడు యానాది చొక్కా సుబ్బయ్య ఈయన నెల్లూరు యానాది అసోసియేషన్‌కు సెక్రటరీ. జవహర్‌లాలు కోర్టులో ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను అందరికీ పంచి, 25వ తేది అరెస్ట్ అయినాడు. ఇతనికి 9 నెలలు కఠిన ఖైదు వేశారు. 27వ తేది నరసింహ, మచ్చా సుబ్బయ్య అనే ఇద్దరు యానాదులు, చీకిరి పెంటయ్య అనే హరిజనుడు పై ప్రకారంగానే సత్యాగ్రహం చేసి అరెస్ట్ అయినారు.

గోపాలురెడ్డి గారి అరెస్ట్

26వ తేది అనేది గోపాలురెడ్డి గారి జీవితంలో మరువరాని దినం. వీరు 4 పర్యాయములు జైలుకు బోతే, 4 పర్యాయములు 26వ తేదీనే అరెస్ట్ కావడం తటస్థించింది. అదొక అదృష్టం.

4 శిక్షల వివరం

అరెస్టు – శిక్ష – జుల్మానా

26–5–1930 – 3నెలలు జైలు – రూ.50లు
26–8–1930 – 6నెలలు శిక్ష
26–5–1932 – 18నెలలు జైలు – రూ.50లు
26–11–1940– 12నెలలు జైలు – రూ.1000లు

***

26వ తేది బుచ్చిలో సత్యాగ్రహం చేస్తాదని చుట్టుప్రక్కల గ్రామాల వారికి తెలియదు కదా. ఆ ఊళ్లోనే తెలియదు. అప్పటికప్పుడు వేలాది మంది స్త్రీ, పురుష జనం కూడింది. రెడ్డిగారి ఆప్త బంధువర్గము, స్త్రీ జనమంతా దూరంగా మిద్దెల మీద నుండి అవలోకిస్తుండగా గోపాలరెడ్డి అంత పొడవైన అధికారి డిప్టి సూపరెంట్ గోపాలయ్య అరెస్ట్‌చేసి పోలీస్ వ్యాన్‌లో ఎక్కించారు.

50 ఏళ్ల క్రితం ఈవారం

25-11-1960
పేజీలు: 12 వెల: 0-20 న.పై

లేక లేక వారసుడు పుడితే...

సంతానం కొరకు కలలుగని, పూజలు చేసి, యాత్రలు సేవించి, లేక లేక పుడితే మామూలు కుటుంబాలలోనే తల్లితండ్రుల ఆనందానికి మేర వుండదు. ఇక వారసుని కొరకు తపస్సుజేసే రాజులకు పుత్రుడు జన్మిస్తే వారి సంతోషానికి హద్దులుంటాయా? షా మహమ్మద్ రేజా పహ్లావి సంతానహీనుడు కాదుగానీ ఇరాన్ మయూర సింహాసనానికి వారసుడులేని రాజు. మొదటి భార్యకు ఒక కుమార్తె వుందిగానీ, కొడుకులేని కారణంగా 1948లో ఆమెకు విడాకులిచ్చాడు. సౌందర్యానికి ముగ్దుడై పరిణయమాడిన ద్వితీయ కళత్రం సొరయాకు అసలు సంతానమే లేదు. ఎంతో బాధతో షా ఆమెను కూడా 1958లో వుద్వాసనం చేశాడు. పారిస్ శిల్పకళా విద్యార్థిని, సామాన్య కుటుంబానికి చెందిన 22 ఏళ్ల యువతి ఫరాదిబానును గత ఏడాది వివాహమాడాడు. పది మాసాలు తిరగకముందే ఆమె ఇరాన్ సింహాసనానికి వారసుడ్ని ఇచ్చింది.

షా ఆనందాతిశయంతో గంతులేస్తూ చేతులెత్తి అల్లాకు మ్రొక్కాడు. దేశంలోని అన్ని కార్యాలయాలకు రెండు రోజులు శెలవు యిచ్చాడు. ఇన్‌కంటాక్సు నూటికి 20 పాళ్లు త్రోసివేశాడు. 98 మంది ఖైదీలకు బంధముక్తి గావించాడు. 41 తుపాకులు 'ధాం ధాం' అంటూ యువరాజుకు స్వాగతమిచ్చాయి. ఇరాన్ దేశమే పండుగ జేసుకొన్నది.

కావలి కాల్వకు 50లక్షలు

కావలి కాల్వ నిర్మాణానికి ఆంధ్ర ప్రభుత్వం 50 లక్షల రూపాయలు కేటాయించ ఉద్దేశించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

అంటే ఈ కాల్వ నిర్మాణం మూడవ ప్రణాళిక మొదటి సంవత్సరంలోనే ప్రారంభం కాగలదన్నమాట.

నెల్లూరు ముచ్చట్లు
విజయకుమార్

రోశయ్య రాజీనామాను పట్టించుకోని నెల్లూరు!

ముఖ్యమంత్రి రోశయ్య రాజీనామాను నెల్లూరీయులు లైట్‌గా తీసుకొన్నారు. ఆయన రాజీనామా చేస్తున్నట్లుగా టీవీల్లో 24వ తేది మధ్యాహ్నం ప్రసారమైన వార్తల తర్వాత కూడా తమకేమీ పట్టన్నట్లు నెల్లూరీయులు తమ పనుల్లో తాము మునిగిపోయారు.

శబరిమలైకు శ్రీధర్‌కృష్ణారెడ్డి

నెల్లూరు నగర ఎమ్మెల్యే శ్రీధర్ కృష్ణారెడ్డి 21వ తేది శబరిమలైకు బయలుదేరి వెళ్లారు. శ్రీధర్‌కృష్ణారెడ్డి అయ్యప్పస్వామికి వీరభక్తుడు. గత కొన్నేళ్లుగా ఆయన మాలధారణ చేసి శబరిమలై వెళ్తున్నారు.

రబ్బిష్‌తో రోడ్డు మరమ్మత్తులా?

నెల్లూరు కెవిఆర్ పెట్రోల్ బంకు సెంటర్‌లో రిలయన్స్ షాపింగ్ మాల్‌కు ఎదురుగా వున్న రోడ్డు ఇటీవల కురిసిన వర్షానికి బాగా దెబ్బతినింది. ఇక్కడ రోడ్డుపై గుంటలు పూడ్చను అధికారులు పరమ పురాతనమైన పద్ధతిలో ఎక్కడ నుంచో రబ్బిష్‌ను తెచ్చివాడారు. నగరం నడిబొడ్డులోనే రోడ్ల మరమ్మత్తులు ఇంత ఘోరంగా చేపట్టడం నెల్లూరులోనే చెల్లుతుందనుకొంటాం.

చేపలు పట్టిన పొన్నాల!

22వ తేది గండ్లు పడిన నెల్లూరు పెన్నా ఆనకట్ట పరిశీలనను పూర్తిచేసిన భారీ నీటిపారుదల శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అటు నుంచి బయలుదేరి సంగం వారధిని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ వలలువేసి చేపలు పడుతుండిన మత్స్యకారుల నుంచి తాను ఒక వల తీసుకొని నదిలో విసరగా రెండు ఇసుక బుర్రెలు పడ్డాయి. దీనికి ఎగిరి గంతేసిన మంత్రి గతంలో చేపల మంత్రిగా పనిచేసినప్పుడు చేపలు పట్టడం నేర్చుకొన్నానని చెప్పి పత్రికల వారి చెవ్వుల్లో పువ్వులు పెట్టారు.

గురువును నిందించిన శిష్యుడు

మాజీ ముఖ్యమంత్రి, రాజ్యసభ సభ్యుడు నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి సహకారంతో రెండుసార్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడైన ఎల్లసిరి గోపాలరెడ్డి 22వ తేది నెల్లూరు ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి తన రాజకీయ గురువుపై వాగ్భాణాలు వేశారు. పెద్దాయన ఇపుడు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జపం చేస్తున్నారు. 2009 ఎన్నికల్లో ఆమె గూడూరు టిక్కెట్ ఇచ్చిన కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించారు. 30ఏళ్లు నేను జనార్దన్‌రెడ్డి నీడలోనే ఎదిగాను. కానీ వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రి చేయకుంటే పార్టీకి పుట్టగతులుండవని పాత పాటను పాడారు.

సివికి వాస్తు పిచ్చి!

డిసిసి మాజీ అధ్యక్షుడు సివి.శేషారెడ్డికి వాస్తు పిచ్చి పట్టి నెల్లూరు జర్నలిస్ట్ కాలనీలోని ఆయన ఇంటిని ఖాళీ చేసి మాగుంట లేఅవుట్‌లోని అపార్ట్‌మెంట్‌లో చేరారు. సివి రెండుసార్లు ఎమ్మెల్యే అయ్యింది, పార్టీ విప్‌గా పని చేసింది పాత ఇంట్లో వున్నప్పుడే. కానీ ఈ మధ్య వాస్తుపై మమకారం పెంచుకొన్న శేషారెడ్డి నెల్లూరు నుంచి హైదరాబాద్‌కు మకాం మార్చి మళ్లీ ఈ మధ్య నగరంలో కనపడుతున్నారు.

భలే స్వామి!

ఇటీవల జిల్లాకు వచ్చిన లాలా మురికి స్వామి జనాన్ని బాగా ఆకర్షించాడు. సంగం గ్రామంలో ఆయన 108 కిలోల మిరప్పొడితో అభిషేకం చేయించుకొని అందరినీ ఆశ్చర్యపరిచాడు. రవ్వంత కారానికే అల్లాడే జనానికి వందల కిలోల మిరప్పొడితో అభిషేకం చేయించుకొన్న స్వామి వద్ద కిటుకును కనుక్కోలేకపోయారు. పోలోమంటూ కాళ్లపై పడిపోయి ఆశీర్వాదం కోరారు.

HOME
కబోరు డ్రై
DARGAMITTA, NELLORE.
వాటర్‌ప్రూఫ్ ప్లైవుడ్, రెండు వైపులా సన్‌మైకా లేబరు, హార్డ్‌వేర్ మొత్తం కలిపి S.F.T.Rs.225/-
☎ 95506 82557, 6526129

లోకాయుక్తకు తప్పుడు నివేదిక!

తిమ్మిని బమ్మి చేయగల మహా ముదుర్లు ఎక్సైజ్ అధికారులు అని మరోమారు రుజువయ్యింది. జిల్లాలో మద్యాన్ని ఎంఆర్‌పి కంటే అధికంగా అమ్ముతున్నారని, విచ్చలవిడిగా బెల్టు షాపులు వున్నాయని, కోవూరు ప్రాంతంలో ఇవి మరింత విచ్చలవిడంటూ తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి లోకాయుక్తకు ఫిర్యాదు చేశాడు. దీనిపైవారు ఎక్సైజ్ అధికారుల వివరణ కోరితే కోవూరు ఇతర ప్రాంతాలలో ఎక్కడా మద్యం బెల్టుషాపులు లేనేలేవని, మద్యాన్ని అధిక ధరలకు అమ్మడమే లేదంటూ ఎక్సైజ్ అధికారులు లోకాయుక్తకు తెలియజేయడం చూసి జనం అవాక్కవుతున్నారు. బహిరంగంగా బెల్టుషాపులు వున్నా, అధిక ధరలకు మద్యాన్ని అమ్ముతున్నా అధికారులు అబ్బే అవేమీలేవంటూ చెప్పడం సిగ్గుచేటు.

చందాదారులకు మనవి

- చందా పంపించేటప్పుడు తమ చందా నెంబరు, పూర్తి పేరు, చిరునామా తెలియపరచండి.
- మీ చందా నెంబరు, చందా ఏ తేదికి అయిపోతుందో, అడ్రసు రేపరు మీదనే ముద్రించి వుంటుంది.
- 'జమీన్‌రైతు' చందాదార్లు తమ చందాను ఎం.ఓ/డి.డి లేదా Online‌లో ఆంధ్రాబ్యాంక్, విఆర్‌కాలేజి బ్రాంచి, నెల్లూరు అకౌంట్ నెంబర్: 1068110110000423లో ZAMINRYOT పేరుతో జమచేయవచ్చు. సకాలంలో చందా చెల్లించవలసినదిగా కోరుతున్నాము.
- చెక్కులు స్వీకరించబడవు.

జీవిత చందా రూ.1000/-

సంవత్సర చందా

స్వదేశంలో రూ.200/-
విదేశాలకు రూ.1000/-

జమీన్‌రైతు
పాగతోట, నెల్లూరు - 524 001
ఫోన్: 0861 - 2327354
సెల్: 98489 66190

వివేకాపై జక్కా ధ్వజం

రూరల్ ఎమ్మెల్యే వివేకానందరెడ్డి వ్యవహారశైలిని సిపిఎం జిల్లాకార్యదర్శి జక్కా వెంకయ్య తప్పుపట్టారు. సిపిఎం నేతలను రియల్‌ఎస్టేట్ వ్యాపారులని వివేకా వ్యాఖ్యానించడాన్ని ఆయన ఖండించారు. వివేకానుద్దేశించి జక్కా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నీ బ్రతుకు ఏమిటో జనానికి అంతా తెలుసు. నిరంకుశంగా వ్యవహరించాలనుకొంటే ప్రజల చేతిలో పరాభవం తప్పదన్నారు. కల్లూరుపల్లిలో



తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షునిగా రెండవ పర్యాయం నియమితుడైన బీద రవిచంద్ర నెల్లూరుకు వచ్చిన సందర్భంగా రైల్వే స్టేషన్‌లో స్వాగతం పలుకుతున్న ఒట్టూరు సంపత్‌రాజు.

పనిగట్టుకొని కార్పొరేషన్ చెత్తను వేయిస్తున్న వివేకాకు సిపిఎం నేతలను విమర్శించే అర్హత లేదన్నారు. అలాగే పెన్నా వారధిపైనా ఆయన స్పందించారు. మరమ్మత్తులు చేయించేందుకు నిపుణుల కమిటీ అవసరమా అంటూ వ్యాఖ్యానించారు.

వివేకా, నూనె రచ్చ!

మందిరమైనా, బహిరంగ ప్రదేశమైనా ఫోజులకు దిగడం రూరల్ ఎమ్మెల్యే వివేకాకు అలవాటు. కార్తీకపౌర్ణమి సందర్భంగా మూలాపేట మూలస్థానేశ్వర స్వామి ఆలయంలో దీపాలు వెలిగించే సేవకు ఉభయకర్తగా తెలుగుదేశం పార్టీ బిసి నేత నూనె మల్లిఖార్జున్‌యాదవ్ వ్యవహరిస్తున్నారు. ఎమ్మెల్యే వచ్చేదాకా దీపాలు వెలిగించరాదని అధికారులు తెలపడంతో నూనెకు చిర్రెత్తుకు వచ్చింది. ఆలస్యంగా వచ్చిన వివేకా దీపం వెలిగించబోతుండగా నూనె అడ్డుకొన్నాడు. దేవాలయాల్లోనూ రాజకీయాలా అంటూ వివేకాను నేరుగా దులిపేశాడు. దీనికి వివేకా తనదైన శైలిలో జవాబుచెప్పినా నూనె ఆగం ముందు వివేకా గమ్ముననుండిపోవాల్సి వచ్చింది.

కోనేరు శుభ్రం చేసిన ఐద్వా

దోమల నిర్మూలనలో భాగంగా ఐద్వా మహిళలు నెల్లూరు మూలాపేటలోని వేణుగోపాలస్వామి ఆలయ కోనేరును శుభ్రపరిచారు. అన్నపూర్ణమ్మ ఆధ్వర్యంలో పలువురు మహిళలు చెత్తను తొలగించారు. వేణుగోపాలస్వామి ఆస్తులను అప్పనంగా భోంచేస్తున్న రూరల్ శాసనసభ్యుడు వివేకానందరెడ్డి స్వామి కోనేరు శుభ్రత గురించి పట్టించుకోకపోయినా ఐద్వా మహిళలు ఈ కార్యక్రమం చేపట్టడం పట్ల మూలాపేట ప్రజలు అభినందనలు తెలిపారు.

ఎస్ఎఫ్ఐ నిరాహార దీక్షలు

జిల్లాలోని హాస్టళ్లలో పేరుకపోయిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు విఆర్ కళాశాల ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షా శిబిరాన్ని శాసనమండలి సభ్యుడు వితపు బాలసుబ్రహ్మణ్యం సందర్శించి ఎస్ఎఫ్ఐ కార్యకర్తలకు సంఘీభావం ప్రకటించారు. గతంలోనూ వీళ్లు జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర చేపట్టి వున్నారు. హాస్టళ్లలో వుండే విద్యార్థుల కోసం కృషి చేయడం అభినందనీయం.

దుర్గం వ్యవహారంలో రగడ

ఉదయగిరి చుట్టుప్రక్కల ప్రాంత ప్రజలు ఉదయగిరి దుర్గం పైకి ఎక్కి ప్రకృతిని, రమణీయతను ఆస్వాదించి, ఆనందిస్తుంటారు. కార్తీకమాసం సందర్భంగా వనభోజనాలు చేస్తుంటారు. ఈసారి అక్కడకు వెళ్లిన పర్యాటకులను పోలీసులు తరిమి వేయడం గొడవకు దారి తీసింది. పోలీస్ వ్యవహారశైలిపై పర్యాటకులు మండిపడ్డారు. స్టేషన్ ఎదుట తమ నిరసన తెలిపారు. 23వ తేది ఈ వ్యవహారమై ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఉదయగిరి గ్రామస్తులతో ఓ సమావేశం ఏర్పాటుచేసి దుర్గం పైకి ఎవరైనా నిరభ్యంతరంగా ఎక్కవచ్చని తేటతెల్లం చేశారు.

డిసెంబర్‌లో జిఎస్ఎల్‌వి ప్రయోగం

శ్రీహరికోట రాకెట్ కేంద్రం నుంచి జిఎస్ఎల్‌వి-ఎఫ్06ను డిసెంబర్ 14వ పేజీలో

బంగారం స్పెషల్ ఆఫర్
BIS 916 హాల్‌మార్క్ బంగారు ఆభరణములపై సవరకు రూ.400/- తగ్గింపు.
గ్రాముకు రూ.50/- తగ్గింపు.
డైమండ్స్ పై 10% తగ్గింపు.
గోల్డ్ ప్యాలెస్
హోటల్ శివం ఎదురుగా,
జిల్లా పరిషత్ ఆఫీసు సెంటర్,
ఆచారివీధి, నెల్లూరు.
ఫోన్: 2331133, 2327611

Before the VIth Addl. Motor Accidents Claims Tribunal(Family Court), Nellore

M.V.O.P.No:129/2010

Madala Adivamma and 3 others Petitioners
Vs
1.Athipati Ravi and another... Respondents

To,Athipati Ravi
s/o Ramanaiah, R/o Nehru Colony, Rebala Village, Buchi Mandal, SPSR Nellore Dist.

పై పిటిషను యాక్సిడెంటులో చనిపోయిన మాదాల చిన వెంకట సుబ్బయ్య వారసులు మీ పై నష్టపరిహారము కోరుచూ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషను మీ నోటీసు (R1) నిమిత్తం తే21.12.2010.దిన వాయిదా యున్నది. ఆ రోజు ఉదయం 10-30 గంటలకు పైకోర్టులో ఖుద్దున గాని, వకీలు ద్వారాగానీ హాజరై ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.రామదండు, అడ్వకేట్
నెల్లూరు.



బారాషహీద్ దర్గా దగ్గర అనవసరంగా వేస్తున్న రోడ్డు.

● దర్గా దగ్గర విచిత్రం

రోడ్డు ప్రక్కన రోడ్డు!

నెల్లూరు బారాషహీద్ దర్గా దగ్గర కనీస వసతులు లేవు. వాటిని కల్పించాల్సిందిపోయి ఇటీవలే ఈ ప్రాంతంలో కొత్తగా వేసిన సిమెంటు రోడ్డు ప్రక్కనే మరో సిమెంటు రోడ్డు వేయడం చర్చనీయాంశమయ్యింది. ప్రతి యేడాది మొహరం పండుగ తర్వాత బారాషహీద్ దర్గా దగ్గర రొట్టెల పండుగ జరుగుతుంది. ఈ పండుగకు దేశవిదేశాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు హాజరవుతారు. ప్రతి నిత్యం దర్గాకు సందర్శకులొస్తుంటారు. కానీ వీరిక్కడ సేద తీరను చిన్నపాటి రేకుల షెడ్ లేదు. తాగేందుకు మంచినీళ్లు లేవు. స్త్రీలకు అతి ముఖ్యమైన స్నానపుగదులు, మరుగుదొడ్ల సౌకర్యం లేదు. రాత్రి వేళ దర్గా పరిసరాల్లో భక్తులు నిద్ర చేయడం రివాజు. కాని ఇక్కడ నిద్ర చేసేందుకు అరుగు వంటి వసతి కూడా లేదు. ప్రతి యేడాది దర్గా హుండీల్లో పడే లక్షలాది రూపాయలను దోచుకోవడం తప్ప వక్ఫ్ బోర్డు అధికారులు దర్గా దగ్గర చిన్నపాటి సదుపాయం కల్పించ లేదు.

పండుగలు పబ్బాల సమయంలో అపరభక్తుల అవతారమెత్తే ప్రజాప్రతినిధులు కూడా దర్గా పరిసరాల అభివృద్ధికి చేసిందేమీ లేదు. ఇటీవల ఈ ప్రాంతంలో పినాకినీ అతిథి గృహాన్ని ఆధునీకరించారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ బంగ్లాను కట్టారు. ఈ క్రమంలో డికెడబ్ల్యు కాలేజి గోడను ఆనుకొని కొత్తగా తారు రోడ్డు వేశారు. ఈ సమయంలోనే బారాషహీద్ దర్గా చుట్టూ దర్గాకు వచ్చే మెయిన్ రోడ్డును కూడా వేశారు. వాస్తవానికి దర్గా ప్రాంతంలో ఈ రోడ్డు సరిపోతుంది. కాని ఇక్కడ నిలుపుకొనే ప్రైవేట్ బస్సుల యాజమాన్యాలకు ప్రయోజనం చేకూర్చను కాబోలు దర్గాకుళ్లే మెయిన్ రోడ్డును ఆనుకొని అనవసరంగా మళ్లీ కొత్త సిమెంటు రోడ్డు పనులు చకచకా చేస్తున్నారు. దేనికీ కొరగాని ఈ రోడ్డు బదులు దర్గా వద్ద కనీస వసతుల కల్పనకు ప్రయత్నం చేస్తే బాగుంటుందని భక్తులు కోరుకొంటున్నారు. కానీ వీరి మాట వినే అధికారి, ప్రజాప్రతినిధులు లేరే.

● ఏమి పాలకులు, అధికారులు

నెల్లూరుకు స్వాగతం చెప్పరా?

జాతీయ రహదారి నుంచి నగరంలోకి ప్రవేశించే జంక్షన్ల వద్ద వచ్చే వారికి స్వాగతం చెబుతూ బోర్డులు ఏర్పాటు ప్రతిచోట జరుగుతుంటుంది. నగర ప్రవేశ ప్రాంతాలను సులభంగా గుర్తించను ప్రత్యేక విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తారు. కాని ఐదవ నెంబరు జాతీయ రహదారి నుంచి నెల్లూరు నగరంలోనికి ప్రవేశించే నాలుగుదారుల కూడళ్లలోనూ బోర్డులు లేవు. అర్ధరాత్రి, అపరాత్రి నెల్లూరుకు వచ్చే వాహనదారులు ఎక్కడ నగర ప్రవేశమని వెతుక్కోవాల్సి వస్తున్నది. చెన్నై నుంచి ఐదవనెంబరు జాతీయరహదారిపై వచ్చే వాహనాలు బుజబుజనెల్లూరును దాటాక



బుజబుజ నెల్లూరు దాటాక నగరంలోకి వచ్చే జంక్షన్‌లో ఎటువంటి బోర్డులేని దృశ్యం.

వచ్చే జంక్షన్ ద్వారా నగరంలోనికి ప్రవేశిస్తాయి. అయ్యప్పగుడి సెంటర్‌ను చేరుకుంటాయి. కానీ ఈ జంక్షన్‌లో ఎక్కడా స్వాగతం పలికే బోర్డు లేదు. ఈ ప్రాంతంలో ఆరు గంటలు దాటాక చిమ్మచీకటి నెలకొని వుంటుంది. కావలి వైపు నుంచి వచ్చే వాహనాలు కోవూరు జంక్షన్ ద్వారా ప్రవేశించే చోట ఎటువంటి బోర్డు లేదు. ఇక్కడా చిమ్మచీకటే. చిల్డ్రన్‌పార్కు సెంటర్ నుంచి జాతీయ రహదారిని ఎక్కేచోట, ఎన్టీఆర్ నగర్ జంక్షన్‌నులోనూ బోర్డులు; లైట్లు లేని పరిస్థితి నెలకొని వుంది. నెల్లూరు నగరపాలక సంస్థగా మారి ఐదేళ్లయ్యింది. నగరంలోనికి ప్రవేశించే నాలుగు జంక్షన్లలో నాలుగు బోర్డులు, నాలుగు నియాన్‌లైట్లు వేయించలేని దౌర్భాగ్య పరిస్థితిలో పాలకులు వుండడం బాధాకరం. వీరి అలసత్వాన్ని ఎత్తిచూపుతూ పౌరులు లేదా ప్రజాసంఘాలు, కనీసం సేవాసంస్థలైన ఈ పని చేపడితే బాగుంటుందేమో?

● 125 ఏళ్ల ముగింపు

సభకు పొదుపు మహిళలు



ఇందిరాభవన్ సభలో సాంప్రదాయ దుస్తులు ధరించి మాట్లాడుతున్న మంత్రి రామనారాయణరెడ్డి.

కాంగ్రెస్ పార్టీ 125 ఏళ్ల ఉత్సవాల ముగింపు సభకు పొదుపు గ్రూపు సభ్యులను తరలించి జన సమీకరణ చేయాల్సిన దుస్థితి ఎదురయ్యింది ఆనం సోదరులకు. ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిసిసి ఆదేశాలు జారీ చేసింది. జగన్ ఓదార్పులో పాల్గొన్నందుకు డిసిసి అధ్యక్షుడు ఎల్లసిరి గోపాలరెడ్డిని తప్పించి ఈ నిర్వహణా బాధ్యతలు మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి అప్పగించింది. అనుకొన్నవిధంగా కార్యక్రమాలను విజయవంతం చేయలేక చతికిలబడిన ఆనం సోదరులు తమ పరువు నిలుపుకొనేందుకు అధికారులపై తమ ప్రతాపం చూపించారు. ఇందిరాభవన్‌లో జరిగిన ముగింపు సభకు పొదుపులక్ష్మిగ్రూపు సభ్యులందరిని తరలించాలని ఐసిడిఎస్ అధికారులకు హుకుం జారీ చేశారు. వారిని తన వద్దకు పిలిపించుకున్న ఆనం వివేకానందరెడ్డి అధిక సంఖ్యలో పొదుపు సభ్యులను సభకు తరలించాలని తేడా వస్తే సహించేది లేదని హెచ్చరించడంతో అర్బన్, రూరల్ ఐకెపి అధికారులు దగ్గరుండి జనసమీకరణ చేయాల్సి వచ్చింది. కార్పొరేటర్లు బస్సులు పెడితే ఆ బస్సుల్లో పొదుపు సభ్యులను ఎక్కించి సభకు తరలించే బాధ్యతను దగ్గరుండి చూశారు అధికారులు. కార్యకర్తల్లో పట్టుకోల్పోయిన బ్రదర్స్ అధికారులను అదిరించి బెదిరించి జన సమీకరణ చేసి కార్యక్రమం విజయవంతం అయిందని చంకలు గుద్దుకోవడం వలన జనంలో పలుచన పడ్డారు.

భగ్గుమన్న సీమాంధ్ర విద్యార్థి జెఏసి



విఆర్‌సి సెంటర్ వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థి జెఏసి నేతలు.

ఎస్‌ఐ పోస్టుల భర్తీకి సంబంధించి నిర్వహించాల్సిన వ్రాత పరీక్షలను ప్రభుత్వం తెలంగాణా రాష్ట్రసమితి ఆందోళనకు భయపడి వాయిదా వేయడం పట్ల సీమాంధ్ర విద్యార్థి జెఏసి తీవ్రంగా స్పందించింది. ముఖ్యమంత్రి రోశయ్య, హోంమంత్రి సబిత వ్యవహరించిన తీరును నిరసిస్తూ నగరంలో విద్యార్థి ఐక్యకార్యచరణ సమితి ఆధ్వర్యంలో 20వ తేది ఆందోళన కార్యక్రమాలు జరిపారు. విఆర్ కళాశాల కూడలిలో రాస్తారోకో నిర్వహించిన జెఏసి సభ్యులు ముఖ్యమంత్రి రోశయ్య, హోంమంత్రి సబిత దిష్టిబొమ్మలను దగ్ధం చేయడంతోపాటు విద్యాసంస్థల బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి జెఏసి నాయకులు మాట్లాడుతూ రెండేళ్లుగా అభ్యర్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఎస్ఐ వ్రాత పరీక్షలను ప్రభుత్వం టిఆర్ఎస్ అనుబంధ విద్యార్థి విభాగాల ఆందోళనకు భయపడి వాయిదా వేయడం సిగ్గు చేటన్నారు. 23 జిల్లాల్లో 65వేల మంది ఈ పరీక్షకు సిద్ధమయ్యారని అలాంటిది ప్రభుత్వం పరీక్షలు వాయిదా వేయడంతో అభ్యర్థుల జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపనుందన్నారు. పరీక్షలను యదావిధిగా నిర్వహించి అభ్యర్థుల్లో ఆందోళనను దూరం నిజం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులను పోలీసులు చెదరగొట్టారు. ఈ కార్యక్రమంలో సీమాంధ్ర విద్యార్థి జెఏసి నేతలు అనిల్, టోనీ, కృష్ణ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

ధ్వంసమైపోయిన రోడ్లు!

చోద్యం చూస్తున్న పాలకులు, అధికారులు

నెల్లూరు నగరంలో ఎక్కడికక్కడ ధ్వంసమైపోయిన రోడ్లు ప్రజలకు నరకాన్ని చూపిస్తున్నాయి. నిత్యం వేలాది మంది ప్రయాణించే ప్రధాన రహదారిలో అడుగులోతు గుంటలు పడి రాకపోకలకు ఇబ్బందిగా పరిణమించినా ప్రజాప్రతినిధులకు, అధికారులకు చీమ కుట్టినట్లుగా లేకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దర్గామిట్ట రాజరాజేశ్వరి దేవాలయం వద్ద వేసిన రోడ్డు కొద్దిరోజులకే గుంటలు మిట్టలుగా మారింది. ఇక బొల్లినేని హాస్పిటల్ వద్ద రోడ్డు గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. రెండు వైపులా గుంటలు పడి వాహనాలు సైతం కదలేక మొరాయిస్తున్న పరిస్థితి ఏర్పడింది. ఈ గుంటలను పూడ్చి రోడ్డు మరమ్మతులు చేయాల్సిన ఆర్‌అండ్‌బి అధికారులు ఆ పని చేయకుండా రోడ్డుకు రెండువైపులా స్పీడ్ బ్రేకర్లు నిర్మించడంతో సమస్య మరింత జటిలమైంది. ఇటీవల కురిసిన వర్షాలకు ఈ రోడ్డు దారుణంగా దెబ్బతిని రాకపోకలకు తీవ్ర విఘాతం కల్గుతోంది. నిత్యం ఈ రోడ్డుపై జిల్లా అధికారులు, మంత్రులు, శాసనసభ్యులు ప్రయాణిస్తుంటారు. ఎవరికీ ఈ రోడ్డు బాగు చేయాలన్న ఆలోచన రాకపోవడం విచారకరం. ఫత్తేఖాన్‌పేట జంక్షన్‌లో అష్టావక్రంగా రోడ్డు మరమ్మత్తులు చేశారు. అయ్యప్పగుడి నుంచి బోసుబొమ్మ వరకు రోడ్డు మధ్యలో సమాధి రాళ్లతో డివైడర్లు కట్టించిన ప్రజాప్రతినిధులకు ఈ రోడ్డుపై నగర వాసులు పడుతున్న కష్టాలు పట్టకపోవడం ప్రజలు చేసుకున్న పాపం.



బొల్లినేని ఆస్పత్రి ప్రాంతంలో బాగా దెబ్బతిన్న రోడ్డు.

మోయలేని భారంగా

రాజీవ్ గృహకల్ప!

నెల్లూరు ఇరుగాళమ్మ గుడి ప్రాంతంలో దారిద్ర్యరేఖకు ఎగువనున్న కుటుంబీకులకు గృహనిర్మాణ శాఖ కట్టించి ఇచ్చిన అపార్ట్‌మెంట్‌లు లబ్దిదారులకు గుదిబండలా తయారయ్యాయి.



నెల్లూరులోని రాజీవ్ గృహకల్ప భవన సముదాయం. (ఫైల్‌ఫోటో).

పాలకులు, అధికారులు వ్యవహరించిన నిర్లక్ష్యం తీరు కారణంగా రాజీవ్ గృహ కల్ప లబ్దిదారులు కష్టాలను ఎదుర్కొంటున్నారు. నెల్లూరు నగరంలోని ప్రజలకు గృహవసతి కల్పించాలన్న లక్ష్యంతో గత నాలుగు సంవత్సరాల క్రితం రాజీవ్ గృహకల్ప నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గృహకల్ప నిర్మాణం పూర్తయ్యి లబ్దిదారులు గృహ ప్రవేశం కూడా చేశారు. అధికారులు అవలంభించిన విధానాల కారణంగా ప్రస్తుతం లబ్దిదారులపై మరింత ఆర్థిక భారం పడింది. జిల్లా హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఇరుగాళమ్మ గుడి సమీపంలో వీటిని బ్యాంకుల సహకారంతో నిర్మించడం జరిగింది. అపార్టుమెంట్ల రూపంలో రాజీవ్ గృహకల్ప భవన సముదాయాన్ని నిర్మించి ఇస్తారని అప్పట్లో మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రచారం చేశారు. ఈ ప్రచారం కారణంగా నగరంలోని దారిద్ర్యరేఖకు ఎగువనున్న అనేకమంది రాజీవ్ గృహకల్ప పథకానికి దరఖాస్తు చేశారు.

ఈ పథకం కేవలం గులాబి రంగు రేషన్‌కార్డు కలిగిన వారికే వర్తింప చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కార్పొరేషన్ పరిధిలో లబ్దిదారుల ఎంపిక జరిగింది. హౌసింగ్ బోర్డు అధికారులు సూచించిన ప్రతిపాదనల మేరకు నగరంలోని పలు బ్యాంకులు నిర్మాణానికి అవసరమైన రుణాన్ని అందించాయి. భవన నిర్మాణం పూర్తయిన తర్వాత ప్లాట్లను దాదాపు సంవత్సరం వరకు లబ్దిదారులకు అప్పగించలేకపోయారు. రుణం ఇచ్చిన బ్యాంకర్లు రుణాలు చెల్లించాలని లబ్దిదారులను అనేకదఫాలు కోరినా ఎవరూ స్పందించడం లేదు.

మరో ప్రక్క వడ్డీలు కూడా అధికం కావడంతో రుణాలు చెల్లించాలని ప్రభుత్వానికి బ్యాంకర్లు నివేదించాల్సి వచ్చింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నెల్లూరు నగరంలో నిర్మించిన రాజీవ్ గృహకల్ప లబ్దిదారుల వివరాలను పరిశీలించాలని నిర్ణయించింది. హౌసింగ్‌బోర్డు అధికారులు గృహకల్ప నిర్మాణం చేపట్టేవరకే తమ బాధ్యతని ప్లాట్లు కేటాయింపు, రుణాల రికవరీ తదితర విషయాలపై తమకు సంబంధం లేదంటూ చేతులెత్తేశారు. దరఖాస్తులను స్వీకరించడం దగ్గర నుంచి లబ్దిదారుల ఎంపిక వరకు కార్పొరేషన్ అధికారులు చేపట్టారు. తొలుత ప్లాట్లను తీసుకోవాలని ఆశపడిన నగర వాసులు నిర్మాణాలు నాసిరకంగా వుండడంతో వెనక్కు తగ్గారు.

అవకతవకలు

రాజీవ్ గృహకల్ప పథకం క్రింద నిర్మించిన ప్లాట్లలో అనేక అవకతవకలు చోటు చేసుకొన్నాయి. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ విభాగం అధికారులను ప్రలోభాలకు గురిచేసి నాసిరకంగా నిర్మాణాలు పూర్తిచేశారన్న ఆరోపణలు వున్నాయి. నిర్మాణాలు పూర్తయిన ఆరునెలల కాల వ్యవధిలోనే కొన్ని గోడలు పగుళ్లిచ్చాయి. గోడలు పగుళ్లివ్వడం, ఇరుకుగా గదులు నిర్మించడంతో అనేకమంది లబ్దిదారులు వీటిలో గృహ ప్రవేశం చేసేందుకు నిరాకరించారు. ప్రస్తుతం భవనాలలో అద్దెకుంటున్న వారే ఎక్కువగా వున్నారు.

అసలు లబ్దిదారులు ఎక్కడ వుంటున్నారో కూడా తెలియని పరిస్థితి. రుణాలు అందజేసిన బ్యాంకర్లు రికవరీ ఎలా చేయాలని తలలు పట్టుకుంటున్నారు. ఒక్కొక్క ప్లాటుకు దాదాపు 75వేల నుంచి లక్షరూపాయల వరకు వ్యయం చేశారు. ప్లాట్లను స్వాధీనం చేసుకొని వేలం ద్వారా ఇచ్చిన రుణాన్ని జమ చేసుకోవాలన్న అభిప్రాయంలో వున్నారు బ్యాంకర్లు. వడ్డీ అసలు కలిపి అధిక మొత్తానికి చేరుకుంది. ఇది ప్రభుత్వ పథకం కావడంతో న్యాయపరంగా కూడా చర్చలు జరుపుతున్నారు.

పర్యాటక కేంద్రాల అభివృద్ధి పట్టదా?

జిల్లాలోని కోడూరు, మైపాడు, నెల్లూరు చెరువు, పులికాట్ సరస్సు, నేలపట్టు, సోమశిల, కండలేరు, రామతీర్థం, కృష్ణపట్నం పోర్టులతో పాటు రంగనాయకులస్వామి దేవస్థానం, జొన్నవాడ, పెంచలకోన, ఉదయగిరి కోట ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా మార్చాలన్న ప్రతిపాదనలు ఏళ్లతరబడి ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో వున్నాయి.



అభివృద్ధికి నోచుకోని కోడూరు బీచ్‌లో పర్యాటకుల సందడి.(ఫైల్‌ఫోటో)

జిల్లాలో పర్యాటక కేంద్రాల అభివృద్ధి పథకాలు అటకెక్కాయి. గత ఐదు సంవత్సరాల నుంచి పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేస్తామని పాలకులు, అధికారులు చేస్తున్న ప్రకటనలు కాగితాలకే పరిమితమై పోయాయి. జిల్లాలోని కోడూరు, మైపాడు, నెల్లూరు చెరువు, పులికాట్ సరస్సు, నేలపట్టు, సోమశిల, కండలేరు, రామతీర్థం, కృష్ణపట్నం పోర్టు బీచ్‌లతోపాటు రంగనాయకుల స్వామి దేవస్థానం, జొన్నవాడ, పెంచలకోన, ఉదయగిరి కోట తదితర ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలన్న ప్రతిపాదనలు ప్రభుత్వ ఆమోదం కోసం వెళ్లాయి.

ప్రతిపాదనలు పరిశీలించిన ప్రభుత్వం హెరిటేజ్ ప్రాజెక్టు క్రింద 20 కోట్లను కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్టు నిధులతో కేవలం దేవాలయాలను మాత్రమే అభివృద్ధి చేయాలని ఆదేశించింది. పర్యాటకులు అధికసంఖ్యలో సందర్శించే ఇతర ప్రాంతాల గురించి మాత్రం ఎటువంటి ప్రకటన చేయలేదు. దీంతో పర్యాటక కేంద్రాల అభివృద్ధి మరుగున పడిపోయిందన్న అభిప్రాయం కలుగుతుంది. సభలు, సమావేశాల్లో పాల్గొంటున్న మంత్రులు, రాష్ట్రస్థాయి అధికారులు పర్యాటక కేంద్రాల ప్రస్తావనతెస్తూ అనంతరం వీటి గురించి పట్టించుకోకుండా పోతున్నారన్న విమర్శలు వున్నాయి.

ప్రతి సంవత్సరం సూళ్లూరుపేటలో జరిగే ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమానికి పలువురు రాష్ట్ర మంత్రులు హాజరవుతుంటారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసే సభలో పలు వాగ్దానాలు, హామీలు గుప్పించి వెళ్తుంటారు. ఫ్లెమింగో ఫెస్టివల్‌కు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి కూడా పెద్దసంఖ్యలో పర్యాటకులు వచ్చి ఈ ప్రాంతంలో వుండే నేలపట్టు పక్షుల కేంద్రం, పులికాట్ సరస్సును సందర్శిస్తుంటారు. పర్యాటకులకు అవసరమైన కనీస సదుపాయాలు కూడా లేకపోవడం వలన ప్రతి సంవత్సరం ఇబ్బందిపడక తప్పడం లేదు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న జిల్లాలో పర్యాటక కేంద్రాలు అభివృద్ధికి నోచుకోకపోవడం బాధాకరం.

జిల్లాలో ఎక్కువగా మైపాడు, కొత్తకోడూరు బీచ్‌లలో సందర్శకుల తాకిడి వుంటుంది. ఆదివారం, సెలవు దినాలలో ఈ బీచ్‌లు కళకళలాడుతూ కనిపిస్తాయి. విడవలూరు మండలంలోని రామతీర్థం కూడా పర్యాటక కేంద్రం ఏర్పాటుకు అనుకూలంగా వుంటుంది. సమీపంలో సముద్రం వుండడం, విశాలమైన ప్రదేశం కావడంతో ఇక్కడకు కూడా సమీప మండలాల ప్రజలు తరచూ వస్తుంటారు. అంతే కాకుండా రామతీర్థం గ్రామంలో పురాతన రామలింగేశ్వరస్వామి దేవస్థానం కూడా వుంది. ఈ దేవాలయానికి వచ్చే భక్తులు సముద్ర స్నానాలు చేసి వెళ్తుంటారు.

పర్యాటక శాఖాధికారులు జరిపిన సర్వేలో రామతీర్థం కూడా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సంకల్పించారు. పర్యాటక కేంద్రాల అభివృద్ధికి ప్రతిపాదనలైతే పంపారు గానీ నిధుల మంజూరు కోసం ఎటువంటి ప్రయత్నాలు చేయలేక పోయారు. జిల్లా ప్రజల చిరకాల కోరికయైన పర్యాటక కేంద్రాల అభివృద్ధికి జిల్లాకు చెందిన మంత్రి, ఇతర ఎమ్మెల్యేలతోపాటు, అధికారయంత్రాగం తగిన కృషిచేస్తే బాగుంటుంది.



జిల్లా విద్యాశాఖ మరియు రాజీవ్ విద్యామిషన్ అధికారులతో సమీక్షా సమావేశం జరుపుతున్న జిల్లా పరిషత్ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి. ప్రక్కన డిఇఓ బాలకాశయ్య, ఇతర అధికారులు.



నెల్లూరు నగరంలో ట్రాఫిక్ సమస్యపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ దామోదర్. ప్రక్కన నగర డిఎస్పీ రాధిక.



కృష్ణపట్నం పోర్టులో సెక్యూరిటీ 3వ బ్యాచ్ శిక్షణ ముగింపు సందర్భంగా ప్రతిభ కనపరచిన వారికి షీల్డులు బహూకరిస్తున్న జిల్లా జడ్జి రెడ్డప్పరెడ్డి. ప్రక్కన పోర్టు సిఇఓ అనిల్‌కుమార్.



మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పందిళ్లపల్లి అరుణమ్మ.

దుస్థితిలో బిట్రగుంట లోకోషెడ్!

శుష్కవాగ్దానాలతో అనాధయ్యింది

పాలకులు, అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంలా నిలుస్తోంది బిట్రగుంట లోకోషెడ్. గతంలో దేశవ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించిన లోకోషెడ్ నేడు ఎవరికీ పట్టని అనాధలా ఆలనా, పాలనకు నోచుకోక రోజురోజుకు శిధిలమైపోతుంది. 165సంవత్సరాల చరిత్ర గల దీనిని ఆంగ్లేయులు ఎంతో అభివృద్ధి చేశారు. 5వేల ఎకరాల్లో వున్న ఈ షెడ్ బాగోగులు పట్టించుకొనే వారే లేకుండా పోవడంతో ఎంతో చరిత్ర గల షెడ్ దుస్థితికి చేరుకొంది. గతంలో రైల్వే మంత్రిగా వుండిన లల్లూప్రసాద్‌యాదవ్ బిట్రగుంట రైల్వేస్టేషన్ సందర్శించినపుడు లోకోషెడ్ చూసి బిట్రగుంట షెడ్‌ను అభివృద్ధి చేస్తానని చెప్పాడు. కానీ ఆ మాట నీటి మూటే అయ్యింది. నెల్లూరు ఎమ్పీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో దీని అభివృద్ధి విషయమై వాగ్దానాలు చేసినా అవి ఆచరణలోకి రాలేదు. ఇప్పుడు ఆయనకు జగన్ తప్ప మరేదీ పట్టడం లేదనే విమర్శలు వస్తున్నాయి. జిల్లాకు చెందిన పలువురు రాజ్యసభ, పార్లమెంటు సభ్యులుగా, కేంద్రమంత్రులుగా వున్న ఎవరికీ లోకోషెడ్ గురించి పట్టక పోవడం విచారకరం.



గుబురు పొదల్లో బిట్రగుంటలోని రైల్వే లోకోషెడ్.

బియ్యం పంపిణీలో వివాదం!

జల్‌తుఫాను హెచ్చరికల నేపథ్యంలో తీరప్రాంత గ్రామాల్లో ప్రజల అవసరార్థం బియ్యాన్ని నిల్వ చేశారు అధికారులు. ఆకలి బాధ తీర్చుకొనేందుకు ఈ బియ్యాన్ని వాడుకోవడం బోగోలు మండలంలో వివాదమైంది. జల్‌తుఫాన్ ప్రభావంతో మండలంలోని గ్రామాలకు అవసరాల నిమిత్తం తొమ్మిది టన్నుల బియ్యాన్ని తాటిచెట్లపాళెం పంచాయితీలో నిల్వచేశారు అధికారులు. పలు గ్రామాలకు రాకపోకలు లేకపోవడం, వర్షపునీరు చేరడంతో మత్స్యకార గ్రామస్తులు పెద్దల సమక్షంలో ఈ బియ్యాన్ని అందరూ సమానంగా పంచుకొన్నారు. తుఫాన్ తప్పిపోయిన తర్వాత వచ్చిన మండల అధికారులు బియ్యాన్ని వాడుకోవడంపై ఆగ్రహించి డీలర్లపై ఒత్తిడి తెచ్చారు. అది వరద బియ్యం కాదని రేషన్‌బియ్యం అని డీడీలు కట్టాల్సిందేనని డీలర్లను, బియ్యం అక్రమంగా వాడుకొన్నారని మత్స్యకార్లను బెదిరించడంతో ఈ వివాదం ఎమ్మెల్యే దృష్టికి వెళ్లింది. దీనికి స్పందించిన ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు అధికారుల తీరుపై మండిపడ్డాడు. వర్షాలతో రాకపోకలు లేక ఆకలిబాధతో చిన్నపెద్దా అలమటిస్తూ వుంటే బియ్యం పంపిణీ చేయకుండా, ఇప్పుడు దానిని వాడుకొన్నందుకు కేసులు పెడతామని బెదిరిస్తే ఊరుకోమని హెచ్చరించారు. దీంతో వెనక్కు తగ్గిన అధికారులు ఎమ్మెల్యేతో మేము కేసులు పెడతామనలేదని వివరణ ఇచ్చుకొన్నారు. మొత్తం మీద అధికారుల తీరు వివాదాస్పదమైంది.

రామనారాయణపై ధ్వజమెత్తిన బల్లి!

గూడూరులో రాజకీయం మానమని సలహా

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గూడూరు నియోజకవర్గంలో పట్టుపెంచుకొనే ప్రయత్నంలో శాసనసభ్యుడిగా వున్న తనను చిన్నచూపు చూస్తే ఊరుకొనేది లేదని బల్లి దుర్గాప్రసాద్ హెచ్చరించారు. స్థానిక పంచాయితీరాజ్ అతిధిగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రిపై వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సిన మంత్రి దానిని విస్మరించి స్వప్రయోజనాల కోసం ప్రాకులాడుతున్నారని విమర్శించారు. ఓటమిపాలైన వారిని ప్రోత్సహిస్తూ ఎమ్మెల్యేగా వున్న తనకు మొండిచేయి చూపుతున్నారని ఆరోపించారు. అభివృద్ధి పనులకు 50లక్షలు అడిగితే కేవలం 23లక్షలు కేటాయించి, చివరకు ఆ పనులను చేపట్టలేదన్నారు. తుఫాను నష్టాలకు ఎమ్మెల్యేను కాదని కాంగ్రెస్ నేతలకు నిధులు కేటాయించి వారిచేత పనులు జరిపించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. చివరకు శిలాఫలకాల్లోనూ ప్రొటోకాల్ పాటించకుండా అవమానిస్తున్నారని వాపోయారు. దీనిపై స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

పాఠశాలల్లో పాములు!

విశ్వనాధరావుపేట స్కూల్‌లో విషసర్పాలు

బోగోలు మండలంలోని పలు పాఠశాలలు ముళ్లపొదలు, కంపచెట్లతో నిండి వుంటుండడంతో విష కీటకాలు, పాములకు నిలయంగా మారుతున్నాయి. విశ్వనాధ రావుపేటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చుట్టు ప్రక్కల ఇలాంటి వాతావరణమే వుంది. దీంతో పొదల్లో నుంచి పాములు స్కూలు ఆవరణలోనికి వస్తుండడంతో విద్యార్థులు హడలిపోతున్నారు. ఇటీవల ఎనిమిది అడుగుల జెర్రిపోతు ఇలాగే స్కూలులోకి రావడంతో విద్యార్థులు ప్రాణభయంతో వణికిపోయారు. ఆ పాఠశాల ఉపాధ్యాయుడైన వెంకటేశ్వర్లు వచ్చి పామును పట్టుకొని దూరంగా వదలిపెట్టడంతో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది ఊపిరి పీల్చుకొన్నారు. మండలంలోని కోవూరుపల్లి స్కూలు పరిస్థితి మరీ అధ్వాన్నంగా వుంది. స్కూలుకు వచ్చే దారి కూడా లేనంతంగా చెట్లు పెరిగి వుండడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. విద్యార్థులకు మరుగుదొడ్లు లేకపోవడంతో అవస్థలు పడాల్సి వస్తోంది. ఈ పరిస్థితులలో మూత్రవిసర్జన కోసం ముళ్లపొదలు వద్దకు వెళ్లే వారికి పాములు కన్పిస్తుండడంతో పాఠశాలకు రావాలంటేనే విద్యార్థులు భయపడిపోతున్నారు. ఇప్పటికైనా పాఠశాల సిబ్బంది, అధికారులు పాఠశాల ఆవరణంలో పిచ్చిచెట్లను తొలగించి శుభ్రంగా వుంచాలని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకొంటున్నారు.



ఇందుకూరుపేట మండలం కొత్తూరులో తన స్వంత నిధులతో నిర్మింపతలపెట్టిన డిగ్రీ కాలేజీకి శంకుస్థాపన చేస్తున్న ప్రముఖ పారిశ్రామికవేత్త జివికె.రెడ్డి.

పోగు తెగిన చేనేత బతుకులు

జిల్లా అంతటా ఇదే పరిస్థితి

జిల్లాలో ఒక వెలుగు వెలిగిన చేనేత పరిశ్రమ మెలమెల్లగా తన అస్థిత్వాన్ని కోల్పోతుంది. సహకార రంగం నిర్వీర్యమైపోవడం, మార్కెట్‌లో మిల్లు వస్త్రాలు, రెడీమేడ్ వస్త్రాలతో పోటీ పడలేకపోతుండడంతో చేనేత పరిశ్రమ ఉనికి కోల్పోతుంది. జిల్లాలో వెంకటగిరి, కోవూరు, బుచ్చి, సూళ్లూరుపేట, నారాయణరెడ్డి పేట, కసుమూరు, ఇందుకూరుపేట, చెన్నూరు, వింజమూరు తదితర ప్రాంతాలలో చేనేత కేంద్రాలు తయారుచేసే వస్త్రాలకు ఎంతో డిమాండ్ వుండేది. దీనిపై ఆధార పడి జీవనం సాగించే కుటుంబాలు చాలా వున్నాయి. క్రమేపి ఈ కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లేకపోవడం, సహకార రంగం అండ లేకపోవడంతో ఇతర రాష్ట్రాలు, ప్రాంతాలలో చేనేత వస్త్రాలకు డిమాండ్ వున్నప్పటికీ తగిన ఉత్పత్తి కరువైంది. గతంలో కార్మికులకు మాస్టర్ వీవర్లు, చేనేత సొసైటీలు పెట్టుబడిని అప్పుగా ఇచ్చి ఉత్పత్తి అయిన వస్త్రాల ద్వారా తిరిగి ఆ మొత్తాలను రాబట్టుకొనేవి. ఇప్పుడు ఆ విధానం లేదు. కార్మికులే సొంతంగా పెట్టుబడులు పెట్టుకోవాల్సి రావడంతో చేనేత ఉత్పత్తులు డిమాండ్‌కు తగినట్లు తయారు కావడం లేదు. ప్రభుత్వం తమ సమస్యను గుర్తించి పావలా వడ్డీకి రుణాలు అందజేసి ఆదుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

గ్యాస్ సిలిండర్ల కోసం ఎదురుచూపులు

తోటపల్లిగూడూరు ప్రజల పాట్లు వర్ణనాతీతం

తోటపల్లి గూడూరు మండలంలో హెచ్‌పి గ్యాస్ సిలిండర్లు సక్రమంగా పంపిణీ జరగకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొదుపు గ్రూపులు, తదితర సభ్యులకు వేదాయపాళెంలోగల హెచ్‌పి గ్యాస్ ఏజన్సీ సిలిండర్లను సరఫరా చేసేది. మొదట్లో నెల్లూరు నుంచి వీటిని తెచ్చుకొనే వారు. తర్వాత గ్యాస్ ఏజన్సీ నిర్వాహకులే వాహనాల ద్వారా సప్లై చేస్తు అదనంగా కొంత మొత్తం వసూలు చేసేవారు. ఈ పరిస్థితులలో మండలంలోని వినియోగదారులకు అందించాల్సిన వాటిని నెలల తరబడి ఇవ్వకుండా బయట అమ్ముకొని సొమ్ము చేసుకొంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏజన్సీకి ఫోన్ చేస్తే సమాధానం చెప్పే వారే వుండరని, ఒక వేల ఫోన్ ఎత్తినా నిర్లక్ష్యంగా సమాధానం చెప్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. పౌరసరఫరాలశాఖ అధికారులు ఇలాంటి ఏజన్సీలపై చర్య తీసుకొని గ్యాస్ సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని మండల ప్రజలు కోరుకొంటున్నారు.

వానంతా పోస్టాఫీసులోనే...

బ్రిటీష్ కాలంలో కట్టి మరిచారు

బోగోలు మండలంలోని రైల్వే పోస్టాఫీస్ భవనం వర్షాకాలంలో పనికి రాకుండా పోతోంది. మండలానికి అంతటికి పోస్టాఫీసు ఇదొక్కటే. బ్రిటీష్ కాలంలో నిర్మించిన ఈ భవనం వానొచ్చిందంటే అంతా ఉరుస్తుండడంతో సిబ్బంది తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోంది. ఏళ్ల తరబడి మరమ్మత్తులకు నోచుకోక పోవడంతో చినుకుపడితే సిబ్బంది తలదాచుకొనేందుకు నానాతంటాలు పడుతున్నారు. విలువైన కంప్యూటర్లు, ఇతర పరికరాలు, బట్వాడా చేయాల్సిన ఉత్తరాలు తడిచిపోతుండడంతో వాటిని కాపాడేందుకు సిబ్బంది పడుతున్న అవస్థలు అన్ని ఇన్ని కావు. దీనిని దృష్టిలో వుంచుకొని అధికారులు ఈ పోస్టాఫీసు భవనానికి మరమ్మత్తులు చేయించాలని మండల ప్రజలు కోరుకొంటున్నారు.

బోగోలు చెరువు కబ్జా

రైతులకు నీరందని పరిస్థితి

బోగోలు చెరువు ఆక్రమణ చెర చిక్కి తన ఉనికి కోల్పోతుంది. చెరువు ఆయకట్టు క్రింద 400 ఎకరాలకు పైగా సాగవుతుండగా క్రమేణా రైతులకు నీరందని పరిస్థితి ఏర్పడింది ఈ ఆక్రమణల ఫలితంగా. స్థానికంగా వుండే భూస్వామి తన రాజకీయ, ఆర్థిక బలంతో చెరువులో 40 ఎకరాలకు పైగా కబ్జా చేసి ఏకంగా సాగు చేస్తున్నా అడ్డుకొనే అధికారే లేకపోవడంతో ఆ ఆక్రమణదారుడిది ఇష్టారాజ్యం అయ్యింది. రెవెన్యూ అధికారులకు డబ్బులు ఎరచూపడంతో వారు దూదూ బసవన్నలయ్యారు. ఇంకేముంది లంచాలతో అధికారుల నోరు మూయించిన ఆ భూస్వామి ఏకంగా చెరువులో విద్యుత్ ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేసుకొన్నాడు. ఈ ఆక్రమణలతో ఆయకట్టుదారులకు చెరువు నుంచి నీరు అందక పోవడంతో సాగు కష్టమవుతోంది. దిక్కుతోచని రైతులు ఏడు



ఆక్రమణల మధ్య బోగోలు చెరువు.

సంవత్సరాలుగా మండల అధికారుల నుంచి జిల్లా కలెక్టర్ వరకు అందరికి తమ సమస్య తెలిపి చెరువు ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని కోరినా ఫలితం లేకుండాపోయింది. దీనిని అదునుగా చేసుకొని మరికొందరు చెరువు నుండి జెసిబి యంత్రాలతో మట్టిని త్రవ్వి ఉపాధిహామీ పనులకు వినియోగిస్తున్నారు. బహిరంగంగా ఇంత ఆక్రమణలు, త్రవ్వకాలు జరుగుతున్నా సంబంధితశాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానిక రైతులు మండిపడుతున్నారు.

వర్షం తెచ్చిన తిప్పలు!

జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాల వలన జనజీవనం అతలాకుతలం అవుతున్నది. ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాల వలన పలు ప్రాంతాలలోని ప్రజలు రవాణా సౌకర్యం లేక, ఇళ్లలోనికి నీరు వచ్చి చేరి అవస్థలు పడుతున్నారు. కావలి పట్టణంలో భారీవర్షం కారణంగా పెద్దపవని రోడ్డు, వైకుంఠపురం గిరిజన కాలనీ ప్రాంతాలలో ఇళ్లలోనికి నీరు వచ్చాయి. అల్లూరు మండలంలో ఇస్కపల్లి – శంభునిపాళెం గ్రామాల మధ్య రాకపోకలు నిలచిపోయాయి. పిల్లివాగుపై నిర్మించిన చప్టాపై నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు విఘాతం ఏర్పడింది. దగదర్తి

గ్రామాలు ఇంకా కుదుటపడలేదు

సమీపంలో పైడేరు వాగు ఉధృతికి ఎద్దుల బండి కొట్టుక పోయింది. స్థానిక రైతులు కృష్ణయ్య, మల్లిఖార్జున వ్యవసాయ పనులు చేసుకొని ఇంటికి వస్తుండగా భారీ వర్షం కురవడంతో వాగు పొంగి ప్రవహించింది. ఎడ్లబండిలో వాగు దాటుతుండగా నీటివేగానికి ఎద్దుల బండి కొట్టుకపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికి ప్రాణహాని జరుగలేదు. బోగోలు మండలం అల్లిమడుగు గ్రామంలో కూలీ పనికి వెళ్లి ఇంటికి వస్తున్న రమణయ్య అనే వ్యక్తి ఉప్పుటేరు దాటుతూ ఏరులో కొట్టుకపోయి మృతి చెందాడు. ఈ వార్త తెలుసుకొని కావలి ఎమ్మెల్యే మస్తాన్‌రావు గజ ఈతగాళ్లను, ఫైర్ సిబ్బందిని రంగంలోకి దించినా ప్రయోజనం లేకుండా పోయింది.

ముళ్లపొదల్లో చాచానెహ్రూ

ఇదా జవహర్ పట్ల చూపే గౌరవం



భారతదేశ మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని ఇటీవల దేశమంతటా ఘనంగా జరుపుకొన్నారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకొని ప్రశంసించారు. నివాళులు అర్పించారు. అయితే బిట్రగుంట రైల్వే లోకోషెడ్ వద్ద నెహ్రూ విగ్రహం ముళ్ల పొదల్లో చిక్కుకొని వుండడం చూసే వారికి బాధ కల్గిస్తుంది. చాలా ఏళ్ల క్రిందట ఈ ప్రాంతంలో నెహ్రూ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కొంత కాలం నెహ్రూకి పూలమాలలు వేసి బాగోగులు పట్టించుకొన్నా కాలక్రమేణా ఆ విగ్రహం గురించి మరచిపోయారు అందరూ. దేశానికి ఎంతో ఖ్యాతిని ఆర్జించి పెట్టిన నెహ్రూ విగ్రహాన్ని అటు రైల్వే అధికారులు, ఇటు కాంగ్రెస్ నేతలు పట్టించుకోకపోవడం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.

థర్మల్ ప్రాజెక్ట్ ముట్టడి

కట్టలు తెగిన నేలటూరు ప్రజల ఆవేశం

జిల్లాలో వివిధ ప్రాజెక్టులు, పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయి. దీంతో పారిశ్రామిక అభివృద్ధి జరుగుతున్నా స్థానికులకు ఉపాధి దొరకడం లేదు. పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నప్పుడు, భూసేకరణ సమయంలో స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పిన యాజమాన్యాలు ఆ తర్వాత దీని గురించే పట్టించుకోకపోతుండడంతో పలుచోట్ల ఆందోళనలు చేపడుతున్నారు ఆయా ప్రాంతాల ప్రజలు. ముత్తుకూరు మండలం నేలటూరులోనూ ఇదే పరిస్థితి. ఇక్కడ నిర్మిస్తున్న థర్మల్ విద్యుత్ కేంద్రం కోసం భూములను సేకరించారు. ఆ సందర్భంగా ఉద్యోగం ఇస్తామన్న యాజమాన్యం ఆ మాట నిలబెట్టుకోకపోవడంపై గ్రామస్థులు ఆగ్రహించి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ముట్టడించిన స్థానికులు ప్రాజెక్టు నిర్వాహకులపై నిప్పులు చెరిగారు. విద్యుత్ కేంద్రం కోసం తమ భూములు కోల్పోతే ఉద్యోగాలను తమకు కాకుండా కడపజిల్లావాసులకు ఇస్తున్నారంటూ మండిపడ్డారు. భూము లకు పరిహారం ఇవ్వక పోగా, ఉద్యోగాలు లభించకపోవడంతో కుటుంబాలు వీధిన పడాల్సి వస్తోందని వాపోయారు. అధికారులు జోక్యం చేసుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా చూడాలని, భూములకు పరిహారం అందజేయాలని అంత వరకు విద్యుత్ కేంద్రం పనులు జరగనివ్వమని హెచ్చరించారు. ఆందోళన పెచ్చుమీరడంతో జెన్‌కో అధికారులు నారాయణమూర్తి, బాలాజీ గ్రామస్థులకు నచ్చ చెప్పారు.

పెన్నావారధి తెగిన

పాపభారాన్ని మంత్రి, ఎమ్మెల్యేలే మోయాలి!

పెన్నా ఆనకట్టకు గండ్లు పడ్డాయి. నూట పాతికేళ్ల సుదీర్ఘకాలం నెల్లూరు డెల్టా గ్రామాలకు ప్రాణాధారంగా, కోవూరు, నెల్లూరు తాలూకాల మధ్య రాకపోకలకు ప్రధానమార్గంగా వెలుగొందిన వారధి నామరూపాలు లేకుండా పోయింది. అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ అశ్రద్ధ, రాజకీయవాదుల అవినీతి దాహానికి బలి పశువుగా మారిపోయింది.

సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన అద్భుత నీటి పారుదల కట్టడాలలో నెల్లూరు ఆనకట్ట కూడా ఒకటి. నెల్లూరు, ఇందుకూరుపేట, ముత్తుకూరు, వెంకటాచలం, తోటపల్లి గూడూరు తాలూకాలలో దాదాపు లక్ష ఎకరాలకు ఈ ఆనకట్ట ద్వారా నీటి పారుదల సౌకర్యం కల్గించారాయన. అదుపు ఆజ్ఞ లేకుండా వృధాగా సముద్రానికి తరలిపోయే పెన్నా నది జలాలను వందలాది గ్రామాలకు జీవనదిగా మార్చాడు. శతాబ్దం పైగా జిల్లా ప్రజలకు సేవలం దించిన ఈ చారిత్రాత్మక కట్టడం సర్వనాశమై పోయిందన్న భావనే మనసుకు బాధ కల్గిస్తున్నది.

ఆనకట్ట వయస్సుమీరి పోవడంతో, నాలుగేళ్ల క్రితం దాని పునఃనిర్మాణ ప్రతిపాదన వచ్చింది. ఇరవై ఏళ్ల క్రితం, పెళ్లకూరు రామచంద్రారెడ్డి కోస్తా అభివృద్ధి ప్రణాళిక మండలి ఛైర్మన్‌గా వున్నప్పుడు ఒకసారి పెన్నా ఆనకట్ట ఆధునీకరణ తలపెట్టాడు. శంకుస్థాపన కూడా చేయించాడు. కానీ ఆ తలంపు ఆచరణకు రాలేదు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు చొరవ చూపి, జలయజ్ఞంలో భాగంగా ఆనకట్ట పునఃనిర్మాణానికి నిధులిచ్చారు. నెల్లూరుకే చెందిన ఎ.కృష్ణారెడ్డి అనే కాంట్రాక్టర్ ఈ టెండర్ సంపా దించాడు. కానీ అనుకొన్న సమయానికి పనులు పూర్తిచేయడం ఆయనకు అలివి కాలేదు. డిజైన్‌లకు అనుమతులు తెచ్చుకోవడానికే ఏళ్ల పూళ్ల పట్టింది. ఈలోగా రాజశేఖర్‌రెడ్డి మరణంతో ప్రభుత్వం నుంచి బిల్లులు రావడం నిలిచి పోయింది. కాంట్రాక్టర్ ఆర్థిక కష్టాలలో కూరుకపోయాడు. ఆనకట్ట పునఃనిర్మాణం పనులు ఎక్కడివక్కడ నిలిచి పోయాయి.

అసలు పనే మొదలు పెట్టకుండా వుండి వుంటే ఏ ఇబ్బందీ లేదు. నూట పాతికేళ్లు పనిచేసిన ఆనకట్ట మరొక పాతిక ముప్పై ఏళ్లు నిక్షేపంగా పనిచేసి వుండేది. కానీ కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టడం కోసం ఆనకట్ట ఉత్తర భాగంలో నిలువు లోతు గుంటలు త్రవ్వాడు. కొన్ని లక్షల టన్నుల మట్టి, ఇసుక త్రవ్వితీసి గుట్టలు పోశాడు. దానితో ఆనకట్ట పునాదులు కదిలి పోయాయి. గత సంవత్సరం వరదల సమయంలోనే ఆనకట్టకు చిన్నపాటి గండి పడింది. అయినా అధికారులు తగిన జాగ్రత్త పడలేదు. ఆ గండి వల్ల పునాదులలోకి దార్లు ఏర్ప డ్డాయి. ఇప్పుడొచ్చిన నీటి ప్రవాహం నేరుగా పునా దులలోకి వెళ్లడంతో, ఒక్కసారిగా ఆనకట్ట కదలి పోయింది. దాదాపు రెండు వందల అడుగులమేర కొట్టుకొని పోయింది. ఒక చారిత్రాత్మక కట్టడం సర్వ నాశనమై పోయింది.

ఇందుకు ఎవరిని నిందించాలో, ఎవరిని బాధ్యులను చేయాలో అర్థమే కావడం లేదు. చేసిన పనికి డబ్బులివ్వలేదు కాబట్టి కాంట్రాక్టర్‌ను తప్పు పట్టలేము. కొత్త కట్ట నిర్మిస్తున్నప్పుడు పాత దాని బాగోగులు పట్టించుకోవలసిన అవసరం లేదు కాబట్టి పిడబ్ల్యుడి ఇంజనీర్లది నిర్లక్ష్యమని వేలెత్తి చూపలేము. కానీ ఒక్క విషయం మాత్రం చెప్పాలి. నాలుగు తాలూకాలలో, వందలాది గ్రామాలకు జీవనాధారం వంటి ప్రాజెక్ట్ నిర్మాణం ఏళ్ల తరబడి ఆలస్యమౌతున్నా తమకేమాత్రం పట్టనట్లు వ్యవహ రించిన జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు ఈ పాపాన్ని మోయక తప్పదు. ఇంత కీలకమైన ప్రాజెక్ట్ అర్థాం తరంగా ఆగిపోయిందని తమకు తెలిసినా జరుగు తున్న ఆలస్యాన్ని పత్రికలు పదేపదే కళ్లకు కట్టినట్లు వ్రాస్తున్నా ఒక్క రాజకీయవాది కూడా పట్టించు కోలేదు. వారిలో ఏ ఒక్కరు స్పందన చూపి, ప్రభు త్వంలో తమ పలుకుబడి ప్రయోగించి వుంటే నిధులు వచ్చి వుండేవి. ఇంత అనర్థం తప్పేది. పని పూర్తిచేసే స్థోమత, శక్తి కాంట్రాక్టర్‌కు లేవని స్పష్టంగా అర్థమౌతున్నప్పుడు కాంట్రాక్టర్‌ను మార్చి, కొత్త వారికి పని అప్పచెప్పి వుండవచ్చు. రాష్ట్రంలో ఎన్నో ప్రాజెక్ట్‌లలో అదే జరిగింది. కనీసం కాం ట్రాక్టర్ మీద ఒత్తిడి పెంచి వుండినా ఈ ప్రమాదం తప్పేది.



పెన్నా వారధికి పడిన గండితో సముద్రానికి వెళ్తున్న నీరు.


ఆనకట్టకు పడిన గండ్లను తాత్కాలికంగా పూడ్చి, డెల్టాకు వారం పది రోజులలో నీటి సర ఫరా పునరుద్ధరిస్తామని హామీ ఇస్తున్నాడు పిడబ్ల్యుడి ఎస్ఇ లక్ష్మీపతి. అందుకోసం ఇప్పటికే మూడు పొక్లైన్లు పెట్టి పని జరిపిస్తున్నామని, గండ్లకు అడ్డం పడిన రాళ్లను తొలగించడానికి కృష్ణపట్నం నుంచి ఒక భారీ క్రేన్ కూడా తెప్పించామని చెప్తున్నాడా యన. రైతులకు ఇబ్బంది రాకుండా, పొలాలకు సకాలంలో నీళ్లు అందిస్తామని నమ్మబలుకు తున్నాడు. ఆ అధికారికి వున్న శ్రద్ధ కూడా జిల్లా రాజకీయవాదులకు లేదు.

బండలు కుప్పపోసి కట్టిన అద్భుత కట్టడం!

పెన్నా ఆనకట్ట నిర్మాణం చూసి ఇంజనీర్లే ఆశ్చర్యపోతున్నారు. నూట పాతికేళ్ల క్రితం ఆ నిర్మాణంలో, అప్పటి ఇంజనీర్లు చూపిన ప్రతిభ చూసి నోరు వెళ్లబెడుతున్నారు. స్థానికంగా దొరికే బండ రాళ్లను తెచ్చి, కుప్పపోసి ఆనకట్ట కట్టేశాడు సర్ ఆర్థర్ కాటన్. ఆనకట్టకు గండి పడ డంతో దాని నిర్మాణం ఎట్లా వుందో చూసే అవ కాశం లభించింది. సిమెంట్ కానీ, సున్నం కానీ, మరొక బైండింగ్ పదార్థం కానీ వాడలేదు. రాళ్లను కుప్పపోసి వదిలేశారు. అంత వదలుగా పేర్చిన రాళ్లు ఇన్నేళ్లపాటు భారీ వరదలను కూడా తట్టు కొని నిలబడడం చాలా ఆశ్చర్యకరమని చెప్తు న్నారు ఇంజనీర్లు.



నానా తిప్పలు పడ్డ ఆనం బ్రదర్స్




రాజకీయాల్లో ఓడలు బండ్లు అవుతాయి. బండ్లు ఓడలవుతాయనేది నానుడి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి బ్రతికున్న రోజులలో జిల్లా అంతటా తమదే పెత్తనమని ఆనం సోదరులు బీరాలు పలికేవారు. నగరంలో వేరు కుంపటి వెలిగించుకొన్న రాజీవ్‌భవన్ పట్ల చిన్నచూపు చూడడంతో వాళ్లు జనంతో మమేకమై వేళ్లూనుకున్నారు. జగన్ ఓదార్పు ముగింపు సభ అదిరిపోయేలా జరిపి ఆనం బ్రదర్స్‌కు బహిరంగ సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో 19తేది ఇందిరాభవన్‌లో ఆనం సోదరుల పెత్తనంలో జరిగిన కాంగ్రెస్ 125 సంవత్సరాల ముగింపు సభకు జనాన్ని తరలించను వారు నానా తిప్పలు పడ్డారు. తమ వర్గీయులైన కార్పొరేటర్లకు సిటీ బస్సులను ఇచ్చినా జనం అందులో ఎక్కలేదు. సాయంత్రం నాలుగు గంటలకు జరుగుతుందని ప్రకటించిన సభ 6.30కు మొదలుపెట్టినా మరీ పలుచగా జరిగి ఆనం సోదరుల బలాన్ని బలహీనపర్చింది.

మాంసం మాయం



నెల్లూరు డైకస్‌రోడ్డులోని చేపలు, మాంసం మార్కెట్‌లో మాంసం మాయమైపోయిన విషయం చర్చనీయాంశమయ్యింది. బక్రీదు పండుగరోజు 'ఫాతేహా'కు ముస్లిం సోదరులు విధిగా పొట్టేలు మాంసాన్నే వినియోగిస్తారు. పండుగ ముందురోజు, పండుగరోజు వర్షం పడుతుండడంతో కసాయిలు పొట్టేళ్లను కాస్త తక్కువ అంటే వందల సంఖ్యలోనే కోశారు. పండుగ రోజు నవాబుల్లా మారే ముస్లింలు ఒక్కసారిగా మాంసం కోసం మార్కెట్‌పై పడిపోయారు. ఉదయం 8.30 గంటల కల్లా మాంసం అయిపోయింది. ఒకటి అరా షాపుల్లో వున్న మాంసాన్ని కిలో 350 రూపాయల చొప్పున అమ్మినా క్షణాల్లో అదీ అయిపోయింది. ఇంతలో నమాజు గడియలు సమీపించడంతో మసీదులకు వెళ్లిన ముస్లిం సోదరులు అది పూర్తయ్యాక మళ్లీ మటన్ షాపుల ముందు నిలబడడం ట్రంకురోడ్డులో చర్చనీయాంశమయ్యింది.

నాశనమై పోతారు!




శనమండలి సభ్యుడైన బూదాటి రాధయ్యకు మండలిలో స్థానం దొరకడానికి కారకుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి. ఆయన లేడుగా... రాధయ్య 19తేది ఇందిరాభవన్‌లో జరిగిన కాంగ్రెస్‌పార్టీ 125 సంవత్సరాల ఉత్సవాల్లో వైఎస్ జగన్‌పై విరుచకపడ్డారు. పార్టీ గొప్పది. పార్టీలో వుంటేనే ఎంతటి వాడికైనా పేరు ప్రఖ్యాతులు లభిస్తాయి. కొందరు ఆ యాత్ర... ఈ యాత్ర అంటూ పార్టీని భ్రష్టుపట్టించను ప్రయత్నిస్తున్నారు. అటువంటి వారికి పుట్టగతులు వుండవని ఆవేశపడిపోయారు. ఆయన ఆయాసం తీర్చుకొంటుండగానే సభలో కొందరు కార్యకర్తలు లేచి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలకు మళ్లు కోవడంతో రాధయ్యతోపాటు సభా నిర్వాహకులు ఆనం బ్రదర్స్ కుక్కిన పేనుల్లా మారిపోయారు. అయినా అన్ని రోజులు ఒకరివేకావుగా?

ఆర్యవైశ్యుల హడావుడి!



నెల్లూరు రాజకీయ నాయకులకు లక్షలాది రూపాయలు చందాలిచ్చి ఆదుకొనే ఆర్యవైశ్య నాయకుల్లో ఒక్కసారిగా ఉత్సాహం వెల్లివిరిసింది. రోశయ్య ముఖ్యమంత్రి అయ్యాక తొలిసారిగా విజయవాడలో జరుగుతున్న రాష్ట్ర ఆర్యవైశ్య మహాసమ్మేళనానికి స్టోన్‌హౌస్‌పేట, చిన్నబజారు, పెద్దబజారు ప్రాంతాల్లోని ఆర్యవైశ్య సోదరులు పెద్ద సంఖ్యలో బస్సులు వేసుకొని స్వరాజ్ మైదానానికి బయలుదేరారు. సభను పురస్కరించుకొని వైశ్య సోదరులు ఎక్కువగా నివాసం వుండే ప్రాంతాల్లో పెద్ద ఫ్లెక్సీలు కట్టి, కరపత్రాలు పంచిపెట్టి పెద్ద సందడే సృష్టించారు.

తలలేని ట్రాఫిక్ పోలీసులు



నెల్లూరు నగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ఎస్పీ దామోదర్ ఎన్ని ఆదేశాలు జారీ చేస్తున్నా వీటిని అమలుపర్చడంలో ట్రాఫిక్ పోలీసులు విఫలమౌతున్నారు. 19తేది ట్రాఫిక్‌ను అబందర చేసిన అధికారులపై ఎస్పీ కస్సుబుస్సులాడారు. సమావేశంలో వుండిన ట్రాఫిక్ సిఐ ఒకరు బోడిగుండుకు మోకాలుకు ముడివేసినట్లు లక్షల్లో జరిమానాలు వసూలు చేశామని ఎస్పీకి సమాధానం చెప్పడంతో ఆయనకు కోపం నషాలానికి అంటింది. ఎస్పీ పెట్టిన సమావేశం తర్వాత కూడా ట్రాఫిక్ పోలీసులు మారలేదు. 20తేది పలు సెంటర్లలో నిలబడి చలానాలు గీకేస్తూ ఇదే ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తుందని జబ్బలెగరేస్తూ కనపడ్డారు. జనం మాత్రం వీరిని నోటికొచ్చినట్లు తిడుతూ శాపనార్థాలు పెట్టారు. మొత్తానికి నెల్లూరులో తలలేని ట్రాఫిక్ పోలీసులు ఎక్కువయ్యారు.

సుబ్రహ్మణ్యస్వామి ఆరాధనతో విజయాలు సొంతం!



సాంప్రదాయాలు, ఆచారాలు, శాంతి సౌహృద్భావాల మేలు కలయికే పండుగ. దేవుళ్లు, దేవతలకు సంబంధించి వచ్చే వివిధ పండుగలను జాతి, మతపరంగా జరుపుకోవడం సహజం. సంవత్సరం పొడవునా వచ్చే పండుగలలో దేని ప్రాముఖ్యత, విశిష్టత దానిదే. ఆయా భాషలు ప్రాంతాలను బట్టి పండుగ జరుపుకొనే విధానంలో తేడాలున్నప్పటికీ వాటిలోని ముఖ్య సూత్రం మాత్రం ఒకటే. పండుగ అనే భావన ఎటువంటి వారిలోనైనా అలౌకికానందాన్ని పంచుతుంది. ఒక్కో పండుగ ప్రత్యేకమైన శోభను సంతరించుకొని మానసికోల్లాసాన్ని కలుగజేయడంతోపాటు, గృహాలకు కొత్త శోభను తెస్తుంది. అందుకే అలాంటి సంతోషాన్ని అందించే పండుగల కోసం చిన్న, పెద్దా ఆర్తిగా ఎదురు చూస్తుంటారు.

తెలుగునాట దీపావళి పండుగ తర్వాత మార్గశిర మాసంలో వచ్చే శుద్ధ షష్టిని సుబ్రహ్మణ్య షష్ఠిగా జరుపుకోవడం ఆనవాయితీ. దీనినే స్కంద షష్ఠి, సుబ్బరాయ షష్ఠి అని అంటారు. డిసెంబర్ 11తేదీన ఈ పండుగను ఆంధ్రరాష్ట్రంతోపాటు తమిళనాడులోనూ జరుపుకొంటారు. ఆ రోజున సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తారు. శివుని రెండో కుమారుడైన సుబ్రహ్మణ్యేశ్వరుడిని షష్ఠినాడు ఆరాధిస్తారు. ఈ స్వామినే కార్తికేయుడు అని, స్కందుడు అని, షణ్ముఖుడని, గుహుడు, కుమారస్వామి అనే పేర్లతోను పిలుస్తారు. తారకాసుర సంహార నేపథ్యం కుమారస్వామి జననానికి సంబంధించినదే. మహాశక్తివంతుడైన తారకాసురుడిని కార్తికేయుడు జయించగల్గినందున షష్ఠినాడు సుబ్రహ్మణ్యుని ఆరాధించడం వలన కష్టాలు తొలగి సుఖశాంతులు లభిస్తాయని, సంతాన భాగ్యం కల్గుతుందని, విజయం సిద్ధిస్తుందని ప్రతీతి. స్కందషష్ఠి నాడు వ్రతాలనూ ఆచరిస్తారు. ఆనాడు ఉదయాన్నే స్నానం చేసి ఎలాంటి ఆహారం తీసుకోకుండా తడిబట్టలతో సుబ్రహ్మణ్యేశ్వర ఆలయానికి వెళ్లి పూలు, పండ్లు అర్పించి పూజ చేస్తారు. కొన్ని ప్రాంతాలలో వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణాలను చేస్తారు. తమిళనాడులో షష్ఠి సందర్భంగా కావడిమొక్కును తీర్చుకోవడం కన్పిస్తుంది. కుమారస్వామి ఆలయానికి పంచదార, పాలతో నింపిన కుండలను తీసుకొని పోవడమే కావడి కుండల ఆచారం. శుద్ధషష్ఠి నాడు కుమారస్వామిని ఆరాధించినట్లయితే ఉత్తమ పుణ్య ఫలాలు, సంతానప్రాప్తి, వ్యాపార వృద్ధి, అష్టైశ్వర్యాలు చేకూరుతాయని పురాణాలు చెప్తున్నాయి.



మేషం
అశ్వని, భరణి, కృత్తిక 1 పా

సహాయసహకారాలందించే వారితో మైత్రి ఏర్పడుతుంది. సంతాన కారణంగా మనశ్చింత. మిత్రులతో కలసి వినోదయాత్రలు చేసే అవకాశాలున్నాయి. వ్యాపార విస్తరణకు నూతన ప్రయత్నాలు చేస్తారు. నూతన విషయావగాహనకై యావ. వృత్తి, ఉద్యోగాల్లో కోరుకొన్న మార్పులు చేర్పులు జరిగే సూచనలు. బంధువుల మూలంగా చిరు ఖర్చులు. ఆరోగ్యం చక్కగా ఉంటుంది.

వృషభం
కృత్తిక 2,3,4 పా. రోహిణి, మృగశర 1,2 పా

పైవారితో అభిప్రాయభేదాలున్నా బయటపడనీయవద్దు. శ్రమకు తగ్గ ఫలితం లభించకపోవచ్చు. పనిభారం ఆవేశాన్నిస్తుంది. మార్పులు, చేర్పులు, కూర్పులు జరుగవచ్చు. ఓపిక అవసరం. వివాహాది శుభకార్యప్రయత్నాలు సత్ఫలితాలనిస్తాయి. విద్యార్థులు ప్రయోజకులౌతారు. గృహిణులు ఇరుగు పొరుగువారి వల్ల వేదనకు గురౌతారు. రాజకీయులకు బాగా సాగుతుంది.

మిథునం
మృగశిర 3,4 పా. ఆర్ద్ర,పునర్వసు,1,2,3 పా

చాలాకాలంగా ప్రయత్నిస్తూ వచ్చిన పనులు ఈ వారం ఫలోన్ముఖమవుతాయి. పురప్రముఖుల పరిచయం ఆనందాన్నిస్తుంది. మనశ్చాంచల్యం ఉంటుంది. జాయింటు వ్యవహారాలు చక్కదిద్దుకొంటాయి. ఆకస్మిక సంఘటనలకు అవకాశాలున్నాయి. ఇంటిలో ఆనందదాయకమైన పరిస్థితులు చోటు చేసుకొంటాయి. ఆర్థికవృద్ధి, పొదుపుకు సంబంధించి చేసే పనులు ఫలవంతమవుతాయి.

కర్కాటకం
పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష

స్థలమార్పిడుల గురించి చింతిస్తారు. ఇంటికి సంబంధించి దుబారా ఖర్చు చేస్తారు. దూరప్రయాణావకాశాలు కానవస్తున్నాయి. మనశ్శాంతికై దేవాలయాలకు వెళతారు. వివిధమార్గాల ధనప్రాప్తి. అనుకూల వాతావరణం. సోదరుల తోడ్పాటు చక్కగా ఉంటుంది. వృత్తి వ్యాపారాలలో పురోభివృద్ధి చక్కగా ఉంటుంది. చిన్నచిన్న విరోధాలు మనశ్శాంతిని చెడగొడతాయి. వృథా వాదాలకు దిగవద్దు.

సింహం
మఖ, పుబ్బ ఉత్తర 1 పా

దూరప్రయాణావకాశాలు కానవస్తున్నాయి. మనశ్శాంతికై దేవాలయాలకు వెళతారు. వివిధమార్గాల ధనప్రాప్తి. అనుకూల వాతావరణం. సోదరుల తోడ్పాటు చక్కగా ఉంటుంది. వృత్తి వ్యాపారాలలో పురోభివృద్ధి చక్కగా ఉంటుంది. చిన్న చిన్న విరోధాలు మనశ్శాంతిని చెడగొడతాయి. వృథా వాదాలకు దిగవద్దు. నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది. రాజకీయులకు ఉత్తమకాలం.

కన్య
ఉత్తర 2,3,4పా, హస్త, చిత్తా 1, 2 పా

పురోభివృద్ధికి సహాయసహకారాలందించే వారితో మైత్రి ఏర్పడుతుంది. సంతాన కారణంగా మనశ్చింత. మిత్రులతో కలసి వినోదయాత్రలు చేసే అవకాశాలున్నాయి. వ్యాపారవిస్తరణకు నూతన ప్రయత్నాలు చేస్తారు. నూతన విషయావగాహనకై యావ. వృత్తి ఉద్యోగాల్లో కోరుకొన్న మార్పులు చేర్పులు జరిగే సూచనలు. బంధువుల మూలంగా చిరు ఖర్చులు. ఆరోగ్యం చక్కగా ఉంటుంది.

వారఫలాలు

తేది 27-11-2010 నుండి 3-12-2010 వరకు వృశ్చికంలో రవి; తులలో శుక్రుడు; వృశ్చిక, ధనుస్సులలో కుజుడు; కన్యలో శని; కుంభంలో గురువు; ధనుస్సులో బుధ, రాహువులు; మిథునంలో కేతువు; కర్కాటక, సింహ, కన్య, తులల్లో చంద్రుడు సంచరిస్తారు.

పంచాంగం

1తేది ఉత్థాన ఏకాదశి.
3తేది స్వాతి కార్తె.

శుభ ముహూర్తాలు

28తేది రా.9.00 నుండి 10.00 గంటల వరకు కర్కాటకలగ్నాన; రా.12.00 నుండి 1.00 గంట వరకు సింహలగ్నాన శుభ ముహూర్తాలున్నాయి.

నవంబర్ తిథులు
కార్తీక బహుళ

27	శని	షష్ఠి	సా.4.59	గం.ల.వ
28	ఆది	సప్తమి	సా.3.05	గం.ల.వ
29	సోమ	అష్టమి	మ.12.59	గం.ల.వ
30	మంగళ	నవమి	ఉ.10.46	గం.ల.వ

డిసెంబర్ తిథులు

1	బుధ	దశమి	ఉ.8.29	గం.ల.వ
		ఏకాదశి	తె.6.13	గం.ల.వ
2	గురు	ద్వాదశి	తె.4.01	గం.ల.వ
3	శుక్ర	త్రయోదశి	రా.2.01	గం.ల.వ

పి.ఎం.గోపాలాచారి
16/1020, పొగతోట, నెల్లూరు – 1.
E-mail:maripmgg@yahoo.com

తుల
చిత్తా 3,4 పా, స్వాతి, విశాఖ 1,2,3 పా

ప్రతి విషయంలో ఎదుటివారు తప్పుగా అంచనా వేస్తారు. ఆర్థిక విషయాలు అంతంతమాత్రమే. నరాలకు సంబంధించిన బాధ లధికం. సంతానమూలంగా మానసిక వేదనకు గురౌతారు. ప్రయాణాలు కోరినరీతిలో జరుగవు. వ్యాపారులు ఖాతాదారులతో జాగ్రత్తగా మెలగాలి. రాజకీయులకు తీరని వేదన చోటుచేసుకొంటుంది. ఎవరికి ఎలాంటి మాట ఇవ్వవద్దు.

వృశ్చికం
విశాఖ 4 పా, అనూరాధ, జేష్ఠ

సంతాన మూలంగా ఉత్సాహకరమైన వార్త వింటారు. భవిష్యత్తుకు మంచి పథకాలు వేస్తారు. ధనాదాయ విషయంలో లోటుండదు. అన్ని రంగాలలో పురోభివృద్ధి వుంటుంది. రాజకీయులకు అత్యంత అనుకూలమైన కాలం. విద్యార్థులకు మంచికాలం. వ్యాపారులు మంచి లాభాలనార్జిస్తారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది. ఉద్యోగులు ప్రోత్సాహకరమైన వార్త వింటారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

ధనస్సు
మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా

ఆప్తుల, విజ్ఞుల సలహాలు తీసుకోవాలి. అనవసరపు విషయాలలో జోక్యం చేసుకోకుండుట మంచిది. ఆర్థికవిషయాలు కొంత తృప్తికరంగా ఉంటాయి. వ్యాపారులు భాగస్వాముల వల్ల నష్టపోయే అవకాశాలున్నాయి. పనివారితో కఠినంగా మాట్లాడవద్దు. కళాకారులు, ఉద్యోగులు అధికారుల ఒత్తిడికి గురౌతారు. రాజకీయులు తోటివారి ప్రవర్తనను జాగ్రత్తగా పరిశీలించాలి.

మకరం
ఉత్తరాషాఢ 2, 3,4 పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా

ఆహారవిషయంలో జాగ్రత్త. అభిప్రాయభేదాలు రాకుండా చూసుకోవాలి. ఉద్యోగవృద్ధి, వేతనవృద్ధి ఉంటుంది. శత్రువులు లొంగినడచు కొంటారు. అనుకొన్నపనులన్నీ అనుకొన్నరీతిలో ప్రణాళికాబద్ధంగా జరుపుకున్నా ఏదో లోపం ఉన్నట్టు తోస్తుంది. వ్యాపారులకు అంత యోగదాయకమైన కాలం గాదు. ఆరోగ్యవిషయంలో జాగ్రత్త. రాజకీయులకు ప్రోత్సాహకరమైన కాలం.

కుంభం
ధనిష్ఠ 3,4 పా. శతభిషం, పూర్వ భాద్ర 1,2,3 పా

గృహాలంకరణ విషయాలలో ఆసక్తి చూపుతారు. బయటవారికోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక విషయాలు నెమ్మదిగా చక్కగా సాగుతాయి. ప్రతి పనిలో దూకుడు వద్దు. విద్యార్థులకు ప్రయోజనవంతమైన కాలం. అన్ని రంగాలలో ముందంజ వేస్తారు. వ్యాపారులకు అత్యంత చక్కని కాలం. దైవ కార్యాలలో ఎక్కువగా పాలు పంచుకోవాలి. రాజకీయులు పైవారి ఆదరణకు పాత్రులౌతారు.

మీనం
పూర్వాభాద్ర 4 పా, ఉత్తరాభాద్ర, రేవతి

ప్రయాణాలు సుముఖంగా సాగుతాయి. ఆర్థిక లావాదేవీలు మీకు అనుకూలంగా ఉంటాయి. ఇన్నాళ్ళు ఆటంకాలతో అడ్డుపడ్డ పనులు ఊపందుకొంటాయి. నూతన ఉద్యోగావకాశాలు లభించవచ్చు. గడచినకాలం కన్నా మేలైన కాలం. వ్యాపారులకు ప్రోత్సాహకరమైన వారం. రాజకీయులకు ప్రోత్సాహం తక్కువ. వృత్తిపరులు, కళాకారులు శ్రమకు గురౌతారు. గృహిణులకు బాగుండదు.

పశ్చిమ, దక్షిణాలలో పంట కాలువలు అరిష్టం!

పైడిపాటి అరుణ *గూడూరు*

** మా యింటి సమీపంలో పంట కాలువలు ప్రవహిస్తుంటాయి. వాస్తు ప్రకారం అవి ఉండవచ్చా?*

పంట కాలువలు పశ్చిమ, దక్షిణాలలో అరిష్టం. కూర్మ, మత్స్య యంత్ర ప్రతిష్టలు అరిష్టాన్ని దరిచేరనీయవు.

జె.ప్రహ్లాదరావు *సికింద్రాబాద్*

** దైవభక్తి లేదు. వాడికి ఉంగరం పని చేస్తుందా?*

కష్టపడటం కాదు, ఇష్టపడటం ముఖ్యం. నమ్మకంలేని చోట 'శివలింగం' రాయిలా మారిపోతుంది.

శ్రావణి సంధ్య *నెల్లూరు*

** వైద్యులు, కొందరు ఆధునికులు ఏవీలే వంటారు?*

మీ ప్రశ్న నాకర్థమయింది. తమ పరిధులు తప్ప వాళ్లకెట్లాంటి విజ్ఞానం ఉండదు. బావిలో కప్పల్లా బ్రతికేవాళ్లు ఇలాగే అంటారు. శాస్త్రవిజ్ఞానంలో మనకు తెలిసింది బిందువు! తెలియనిది సింధువు!!

పంటముక్కల దినేష్‌రెడ్డి *చెన్నై*

** ఫెంగ్‌షుయ్ మనదేశంలో ఎవరైనా పాటిస్తున్నారా?*

చైనావాస్తు భారతీయ వాస్తు ముందు దిగదుడుపే. నేపాల్, చైనా, జపాన్ సరిహద్దు రాష్ట్రాలు దీన్ని పాటిస్తున్నాయి.

టి.ఎన్.ఆర్ *హైదరాబాద్*

** స్త్రీలను హింసించే వారిని జ్యోతిష్య శాస్త్ర వేత్తలు ఏం చేయలేరా?*

శక్తివంతమైన మంత్ర శాస్త్రం వుంది. అయితే శాస్త్రాన్ని మన చేతుల్లోకి తీసుకోకూడదు. 'హింస'ను బట్టబయలుచేసి, పోలీసులను, చట్టాల్ని ఆశ్రయించడమే మేలు.

పి.ఎన్.శారద *నెల్లూరు*

** అమ్మాయి వివాహం బాగా ఆలస్యమవుతోంది?*

తల్లిగా మీ ఆవేదన నాకర్థమయింది. ఉత్తర దోషాల్ని సవరించుకోండి. వైధూర్యం(శ్రేష్ఠ) కుడి సూర్యాంగుళీయానికి ధరింప జేయండి. 2011 ఆగష్టులోగా అమ్మాయికి వివాహ యోగం వుంది.

పెద్దిరెడ్డి కాంతమ్మ *కావలి*

** పిల్లవాడు పూర్తిగా మాట వినడం లేదు. జాతకం పంపిస్తున్నాను.*

తూర్పు దోషాలను సవరించుకోండి. బాబుకు వైధూర్యం(శ్రేష్ఠ) కుడి చిటికెన వ్రేలికి ధరింప జేయండి!

వాస్తు సందేహాలు సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
4వ వీధి, గాయత్రినగర్, ఎ.కె. నగర్ పోస్టు, నెల్లూరు-4.
ఫోన్: 2322345, సెల్: 9490125878.

ఆమంచర్ల శేషఫణిశర్మ *చెన్నై*

** మా యింటి వెనుక 'దర్గా' వున్నది. ఉత్తరంలో 'ఈద్గా' వున్నది. ఆర్థిక, ఆరోగ్య సమస్యలు విపరీతం.*

దేవాలయం, దర్గా, మసీదు, చర్చి ఏదైనా కానీయండి. గృహం చుట్టుప్రక్కల వుంటే పరిశుభ్రతకు భంగం వాటిల్లుతుంది. అంచేత చుట్టుప్రక్కల స్థలాలన్నింటినీ దేవాలయ(దేవ) దూషిత భూములుగా శాస్త్రాలు పేర్కొన్నాయి. దేవుడి గదిలో 'శీతల యంత్ర' ప్రతిష్ట చాలా సమస్యల్ని పరిష్కరిస్తుంది.

ఎం.సరితారెడ్డి *నాయుడుపేట*

** దక్షిణం, ఉత్తరం రోడ్లున్నాయి. బయటా ఇంటా మెట్లున్నాయి.*

ఉత్తరం యింటికి బయట వాయువ్యం మెట్లు రావాలి. అంతర్మెట్లు ఏ మూలల్లోనూ రాకుండా చూసుకోవాలి.

ఐ.సుబ్బారెడ్డి *సూళ్లూరుపేట*

** ఇంటికి సమీపంలో స్మశానం వుంది. ఏదైనా 'చెడు' ఉంటుందా?*

పిశాచవేధ, ధూమ్రవేధ ఉంటాయి. ఆర్థిక, ఆరోగ్యస్థితులు దిగజారిపోతాయి. సుదర్శన యంత్ర ప్రతిష్ట కొంతకు కొంత మేలు చేస్తుంది.

పి.నీరజారెడ్డి *నెల్లూరు*

** మనం పాటిస్తున్న వాస్తు ఏది?*

ద్రావిడులంతా(మనం) అగస్త్య వాస్తును పాటిస్తారు.

ఉపయోగపడని రాజీవ్ ఉద్యోగశ్రీ

నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ ఉద్యోగశ్రీ పథకం జిల్లాలో ఆశించిన ఫలితాలు సాధించడంలో విఫలమయ్యింది.

నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ప్రవేశపెట్టిన రాజీవ్ ఉద్యోగశ్రీ పథకం ఆశించిన ఫలితాలు సాధించలేకపోతుంది. జిల్లావ్యాప్తంగా నిరుద్యోగుల వివరాలను సేకరించి వారి విద్యార్హతలను బట్టి వివిధ పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించాల్సి వుంటుంది. ఈ బాధ్యతలను జిల్లా ఉపాధి కల్పన, శిక్షణశాఖకు ప్రభుత్వం అప్పగించింది. ఈ పథకం ప్రారంభించిన తొలి రోజుల్లో నిరుద్యోగుల నుంచి మంచి స్పందన లభించగా అనంతరం దీని గురించి పట్టించుకోవడం మానేశారు.

జిల్లాలో ఏర్పాటైన, ఏర్పాటు కాబోతున్న పరిశ్రమల నిర్వాహకులతో సంప్రదించి వారికి అవసరమైన సిబ్బందిని పంపేందుకు ఉపాధి కల్పనశాఖ అధికారులు కృషి చేయాలి. అవసరమైతే శిక్షణ కూడా ఇప్పించాల్సి వుంటుంది. నిరుద్యోగులకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను నిర్వహించేందుకు రాష్ట్రప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేస్తుంది. ప్రైవేటు సంస్థల నుంచి సిబ్బందిని పంపాలని అభ్యర్థనలు వస్తున్నా నైపుణ్యం కలిగినవారు లేకపోవడంతో రాజీవ్ ఉద్యోగశ్రీ పేరుతో కేవలం ప్రకటనలు చేస్తున్నారే తప్ప అమలు చేయడం లేదు.

ఇప్పటికే జిల్లాలో అపాచీ బూట్ల తయారీ పరిశ్రమ, కృష్ణపట్నం పోర్టు, ఎపి జెన్‌కో, ఎస్‌బిక్యూ స్టీల్ పరిశ్రమలు ఏర్పాటుకాగా, త్వరలో రిలయన్స్ పవర్‌ప్లాంట్, ఇఫ్‌కో సెజ్‌లు ఏర్పాటు కానున్నాయి. ఈ పరిశ్రమల్లో సాంకేతిక పరిజ్ఞానం కలిగినవారు అవసరం అవుతారు. ఇందుకనుగుణంగా అధికారులు నిరుద్యోగులకు శిక్షణాకార్యక్రమాల్ని నిర్వహించాల్సి వుంటుంది. తూతూమంత్రంగా శిక్షణ నిచ్చి పంపుతున్న అభ్యర్థులను సంబంధిత పరిశ్రమల ప్రతినిధులు కొద్ది రోజులకే తిరిగి పంపేస్తున్నారు. దీంతో తిరిగి నిరుద్యోగులు ఉపాధికల్పనా అధికారుల వద్దకు వెళ్లి ఉపాధి అవకాశాల కోసం అభ్యర్థించాల్సి వస్తుంది.

నిధులు ప్రక్కదారి

రాజీవ్ ఉద్యోగశ్రీ పథకం ద్వారా పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిరుద్యోగులకు అవసరమైన శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడం జరుగుతుంది. అయితే ఈ నిధులు అధికభాగం దుర్వినియోగం కాబడుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కంప్యూటర్ ఆపరేటర్, ఎలక్ట్రీషియన్, డ్రైవింగ్, సెంట్రింగ్, కార్పెంటర్ తదితర విభాగాల్లో శిక్షణ ఇస్తున్నట్లు గతంలో సంబంధిత అధికారులు ప్రకటించారు. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా ఎంతమంది నిరుద్యోగులకు ఎన్ని పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించారన్న పూర్తి వివరాలు వెల్లడించేందుకు అధికారులు నిరాకరిస్తున్నారు.

గడచిన అయిదు సంవత్సరాల నుంచి జిల్లాకు ఎన్ని నిధులు విడుదల చేసినారన్న సమాచారం కూడా అందించేందుకు వెనుకంజ వేస్తున్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి జీవితాల్లో వెలుగునింపాలన్న సంకల్పం నెరవేరకుండాపోయే ప్రమాదం ఏర్పడింది. శిక్షణ పూర్తి చేసుకొన్న అభ్యర్థులు ఎందరో వుద్యోగ అవకాశాల కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. నిరుద్యోగుల్లో ఆశలు కలిగించిన ప్రభుత్వం ఈ పథకంపై పర్యవేక్షణ చేయకపోవడంతో అధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఉపాధి కల్పనా శాఖ అధికారులు నిర్వహించే ఉద్యోగాల ఇంటర్వ్యూల సమాచారం కూడా గ్రామీణ ప్రాంతాల వారికి సకాలంలో అందకుండా పోతుంది. ఒక వేళా అందినా ఇతర రాష్ట్రాల్లో తక్కువ వేతనానికి పని చేసేందుకు వెళ్లాలని సలహా ఇస్తుంటారని అభ్యర్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాజీవ్ ఉద్యోగశ్రీ పథకం అమలు, నిధుల వినియోగంపై దృష్టి సారించి పటిష్టంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది.



నిరుద్యోగులకు బాసటగా నిలవని జిల్లా ఉపాధి కార్యాలయం.

ఇసుక మాఫియా

ఇసుక మాఫియా మాయాజాలం

జిల్లాలో ఇసుకరీచ్‌ల వేలం పాటల్లో ఇసుకమాఫియా సిండికేటుగా ఏర్పడి ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొడుతోంది. ఇసుక రీచ్‌ల వేలం పాటలను తక్కువ ధరకు దక్కించుకోవాలన్న ఎత్తుగడతో ఎవరూ పోటీకి రాకుండా చూసుకొంటున్నారు. సిండికేటుగా ఏర్పడే కాంట్రాక్టర్లకు ఆనం సోదరులతోపాటు కొందరు అధికారులు సైతం పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత సంవత్సరం ఇసుక రీచ్ వేలం పాటల ద్వారా ప్రభుత్వానికి దాదాపు 25కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. ఇదే వైఖరిని అవలంభిస్తే రెట్టింపు ఆదాయం సమకూరే అవకాశం వుంటుంది.

జిల్లాలోని ఇసుక రేవుల్లో ఎక్కువ పాట పాడకుండా తక్కువ పాటకు రేవులు దక్కించుకోవడంలో ఇసుక మాఫియా వేస్తున్న ఎత్తుగడలను ఎదుర్కోవడంలో జిల్లా అధికార యంత్రాంగం విఫలమయ్యింది.

వేలం పాటల్లో ఎక్కువ పాట పాడకుండా తక్కువ పాటకు రీచ్‌లు దక్కించుకోవాలన్న నెపంతో రాజకీయ పైరవీలు చేయిస్తున్నారు. నగరంతోపాటు సమీప ప్రాంతాలలో ఇటీవల కాలంలో భవన నిర్మాణాలు, పరిశ్రమలు ఏర్పాటు జరుగుతున్నాయి. వీటి నిర్మాణాలకు అవసరమైన ఇసుకను సరఫరా చేసేందుకు కాంట్రాక్టర్లు పోటీపడుతున్నారు. ఇసుకకు డిమాండ్ పెరగడంతో అనతికాలంలోనే కాంట్రాక్టర్లు కోట్ల రూపాయలు వెనకేసుకొంటున్నారు. ఇసుక రీచ్‌ల వేలంపాటలు తమకు దక్కకుండా పోతాయన్న అభిప్రాయం కలిగిన కాంట్రాక్టర్లు ఏదో ఒక కారణంతో అడ్డుకొంటున్న సంఘటనలు అనేకం వున్నాయి. వేలం ద్వారా రీచ్‌లను దక్కించుకున్న వారు నిబంధనలకు విరుద్ధంగా త్రవ్వకాలు జరుపుతున్నారు. దీంతో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతోపాటు వరదలు వచ్చిన సమయంలో సమీప గ్రామాలు ముంపుకు గురయ్యే ప్రమాదం వుంటుంది.

మహ్మదాపురం, విరువూరు, అప్పారావుపాళెం, సంగం, పొట్టేపాళెం, ములుమూడి, కంభంపాడు, గొల్లకందుకూరు, కోటితీర్థం, ముదివర్తిపాళెం ఇసుకరీచ్‌ల పాటకు అక్టోబర్ 5వ తేదిన నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. కొందరు కాంట్రాక్టర్లు నోటిఫికేషన్ జారీ అయిన వెంటనే కంభంపాడు, కోటితీర్థం ఇసుకరీచ్‌ల వేలం పాటలను నిలిపివేయాలని ప్రభుత్వం నుంచి స్టే ఉత్తర్వులు తెచ్చారు. దీంతో మొత్తం వేలం పాటలను నిలిపివేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పందించి స్థానిక సంస్థలకు వచ్చే ఆదాయానికి గండి పడుతుందని ప్రభుత్వానికి నివేదించి స్టేను తొలగింప చేశారు.

దీంతో ఈనెల 18వ తేదిన జిల్లా జాయింట్ కలెక్టర్ సౌరభ్‌గౌర్ ఆధ్వర్యంలో గోల్డెన్‌జూబ్లీ హాలులో ఇసుక రీచ్‌ల వేలం పాటలు నిర్వహించారు. 10 ఇసుక రీచ్‌లకు సంబంధించి పొట్టేపాళెం 3 కోట్ల 50 లక్షలు, అప్పారావుపాళెం 40లక్షల 99 వేలు వేలం జరిగింది. ఎనిమిది ఇసుక రీచ్‌లలో ములుమూడికి ఒక్క దరఖాస్తు కూడా దాఖలు కాలేదు. ఏడు రీచ్‌లకు వేలం పాటలు నిర్వహించలేదు. దీని వెనుక ఆనం బ్రదర్స్ ప్రమేయం వున్నట్లు తెలుస్తుంది. వేలం పాటలు జరిగితే ఎక్కడ ఆదాయం కోల్పోతామన్న భయంతోనే వేలం పాటలు నిర్వహించకుండా చేయడంతో కాంట్రాక్టర్ల సిండికేట్ పై చెయ్యి అయ్యింది.



పొట్టేపాళెం వద్ద ఇసుకను లారీల్లోకి ఎక్కిస్తున్న దృశ్యం.

10 ఇసుక రీచ్‌లకు వేలం పాటలు జరిగివుంటే ప్రభుత్వానికి 35 కోట్ల నుంచి 50కోట్ల వరకు ఆదాయం సమకూరే అవకాశం వుండేది. ఇసుక వేలం పాటల ద్వారా వచ్చే ఆదాయంలో 25 శాతం గ్రామ పంచాయితీలు, 50శాతం మండల పరిషత్‌లకు , 25 శాతం జిల్లా పరిషత్‌కు నిధులు కేటాయిస్తారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాలలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు వీలుపడుతుంది. గత సంవత్సరం జడ్పీచైర్మన్ తీసుకొన్న చొరవతో 25 కోట్ల రాబడి వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరం మరింత రెట్టింపు ఆదాయం సమకూరుతుందని భావించినప్పటికి పాటదారులు సిండికేట్‌గా ఏర్పడడంతో ఆదాయం కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఇసుక వేలం పాటల్లో జరిగిన పరిణామాలను రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇసుక మాఫియా ఆగడాలను నియంత్రించేందుకు జడ్పీ చైర్మన్ సిద్ధపడుతున్నారు. ఏదిఏమైనా ఈ దఫా వేలం పాటలు జరగకుండా చేసేందుకు భూగర్భ గనుల శాఖ అధికారులు పరోక్షకంగా సహకారం అందించడం విశేషం.




● ప్రియాంకకు

సప్త పతులు!

ప్రేమ, శృంగారం, ఫ్యామిలీడ్రామా, ఏడుపు ఇలా అన్ని తరహా పాత్ర ల్లోనూ నటించే తారగా బాలీవుడ్‌లో గుర్తింపు పొందింది ప్రియాంకా చోప్రా. ఇటీవల ఆమె నటించిన చిత్రం 'అంజనా అంజానీ' మంచి కలెక్షన్లు సాధించింది. విభిన్నంగా కనపడాలనే తపనలో ఆమె 'సాత్‌ఖూన్‌మాఫ్' చిత్రంలో ఇరవై నుంచి అరవై వయసు వరకూ పలు రకాల దశలున్న స్త్రీ మూర్తి పాత్రను పోషిస్తుంది. ఈ చిత్రంలో ఆమెకు ఏడుగురు భర్తలు. యాభై, అరవై సంవత్సరాల వయస్సులో భర్తలుగా నసీరుద్దీన్‌షా, అనుకపూర్ నటించారు. చిన్న వయస్సున్న భర్తగా నీల్ నితిన్ ముఖేష్ కనిపిస్తాడట. ఈ పాత్రల పోషణ కష్టమనిపించింది. నసీరుద్దీన్‌షా షూటింగ్ విరామంలో పలు సలహాలిచ్చినట్లు చెప్పుకొచ్చింది ప్రియాంక చోప్రా.

అమితాబ్ చమత్కారం



సినిమాలు, వాణిజ్య ప్రకటనలు, కౌన్‌బనేగా కరోడ్‌పతి వంటి షో లలో బిగ్-బి అమితాబ్ బిజీబిజీగా వున్నారు. వీటన్నింటిలో నటించడం ద్వారా బాలీవుడ్‌లో టాప్‌స్టార్స్‌తో పోల్చితే అందరికన్నా ఎక్కువ మొత్తం పారితోషికాన్ని అమితాబ్‌నే సంపా దిస్తున్నాడు. ఇదే విషయాన్ని ముంబాయి జర్న లిస్టులు ఆయన వద్ద ప్రస్తావిస్తే కష్టాన్ని నమ్ము కొన్న నాకు కాసుల లెక్క తెలియదు. నేను కాసుల కోసం నటించడం లేదు. నాకు నటనపై మోజు అంతే అని తేల్చేశారు బిగ్-బి.

పంజరంలో చిలుకను...



సినిమా నటులు సెలబ్రిటీ స్థాయికి చేరాక కొన్ని ఇబ్బందులు తప్పవు. వారి ప్రతి అడుగును ఎంతో ఆసక్తిగా జనం గమనిస్తుంటారు. వాళ్లపై వచ్చే వార్తలంటే ఎక్కడలేనీ క్రేజ్ ఏర్పడుతుంది. ఈ విష యాలపై హీరోయిన్ శ్రియ మాట్లాడుతూ సినిమా తారల జీవి తం అందరూ అనుకొన్నట్లుగా పూలపాన్పులా వుండదు. వ్యక్తి గత జీవితంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతుంటాయి. స్వేచ్ఛగా ఎక్కడికీ వెళ్లలేరు. చిన్ని చిన్ని కోరికల్నీ త్యాగం చేసుకోవల్సిందే. ప్రతి ఒక్కరి వ్యక్తిగతానికి ఓ పరిధి వుం టుంది. ఆ పరిధిలోకి కొందరు చొచ్చుక వస్తుంటారు. ఇది మంచిది కాదు. నా ప్రైవసీని దెబ్బ తీసేలా కొందరు ప్రవర్తిస్తుంటారు. నా వ్యక్తిగత విషయాలను తరచి తరచి అడుగుతుంటారు. ఇది మంచిది కాదని సున్నితంగా చెబుతాను. అయినా నా మాటను పట్టించుకోరు. నాకంటూ ప్రైవసీ అవసరమే కదా? ఎప్పటికి ఈ విషయాలను గుర్తిస్తారో అని వాపోతుంది.

ఇలియానా డిమాండ్!

సంచలనాల దర్శకుడు శంకర్ తీస్తున్న త్రీ ఇడియట్స్ రీమేక్‌లో హీరోయిన్ అవకాశమన్నా ఇలియానా దిగిరాలేదు. అడిగినంత పారితోషికం ఇవ్వాల్సిందేనని పట్టుపట్టింది. చివరికి తను అడిగినంత పారి తోషికం సాధించింది. మొన్నటివరకు కోటి ఇస్తే గానీ సినిమా ఒప్పుకున్నట్టు సంతకం చేయనని భీష్మించే ఇలియానా ఇప్పుడు అదనంగా ఇంకో అరకోటి కావాలంటోంది. త్రీ ఇడియట్స్ తెలుగు, తమిళ భాషల్లో నటించను ఒక్కో భాషకు ఒకటిన్నర కోటి చొప్పున మూడు కోట్ల రూపాయలు తీసుకొందట. తెలుగులో మహేష్‌బాబు, తమిళంలో విక్రమ్ సరసన నటిస్తుంది. తెలుగు, తమిళభాషల్లో ఇలియానాకు వున్న క్రేజ్‌ను దృష్టిలో వుంచుకొని ఈ మొత్తాన్ని ముట్టజెప్పక తప్పలేదు నిర్మాత లకు.



విద్యాబాలన్ ఆరబోత



హిందీ పరిశ్రమలో ఫ్యామిలీ టైపు హీరోయిన్‌గా గుర్తింపు కలిగిన విద్యాబాలన్ కాలానికి అనుగుణంగా మారిపో యింది. పరిశ్రమలో పది కాలాలపాటు వుండా లన్న ఆలోచనకు వచ్చిన విద్యాబాలన్ గ్లామర్ బాటను తొక్కుతుంది. స్కిన్‌షోతో జీవితం ఆధారంగా తెరకెక్కే చిత్రంలో నటించేందుకు ఒప్పుకొంది. ఈ చిత్రంలో అందాలు ధారాళంగా ఆరబోత చేయ నుంది. తన మార్కు చీరకట్టునే సెక్సీగా మలచుకొంది. వీపుపై ఆచ్ఛాదన లేకుండా పలు పత్రికల్లో వెలువడిన ఈమె ఫోటోలు బాలీవుడ్‌లో చర్చనీయాంశ మయ్యాయి. ఈ విషయమై ఆమెను ప్రశ్నిస్తే గ్లామర్ బాట ఎలా వుంటుందో ఒక సారి చూడనివ్వండి అంటూ నవ్వి సరిపెట్టుకొంది.

పెడత్రోవ పట్టించే ఏమైంది ఈవేళ...



✍ అల్లూరు రహీం

సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై రాధామోహన్ నిర్మాతగా వ్యవహరించి తీసిన 'ఏమైంది ఈవేళ' చిత్రం యువతీ యువకులకు మరీ ముఖ్యంగా ప్రేమికులకు బ్రహ్మాండంగా నచ్చు తుంది. ఈ చిత్రంలో ఎలా ప్రేమించుకోవాలి. మరో ప్రేమికుడిని స్టాండ్‌బైగా పెట్టుకొని ఫోన్‌లో ఎలా మాట్లాడాలి. ఇంటర్నెట్ సెంటర్లు, హాస్టల్ రూముల్లో ఏ విధంగా రెచ్చిపోవాలి. యువతులు శృతిమించిన అందాల ప్రదర్శనలతో హద్దులు ఏ విధంగా దాటా లన్న అంశాలతోపాటు ఇలా దాటాక వచ్చే ఇబ్బందులను కూడా నూతన దర్శకుడు సంపత్ నంది మహా బాగా చిత్రీకరించాడు. చిత్ర ప్రధమార్ధంలో కథను ప్రేయసీ ప్రియులు పెళ్లి కాకుండా సెక్స్‌లో నిరభ్యంతరంగా పాల్గొనే స్థాయికి తీసుక వెళ్లాడు. పైపెచ్చు ఇక్కడ పెళ్లికి ముందు సెక్స్ తప్పుకాదని సుప్రీంకోర్టు చెప్పిందిగా అని ప్రేమికులు సమర్థించుకొంటారు. ఈ చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం అన్నీ సంపత్ నందినే. ఆయన తన పనికి మాలిన ప్రతిభతో యువలోకానికి మంచి కన్నా చెడు ఎక్కువ చేశా డని చెప్పక తప్పదు. హైదరాబాద్ అమీర్‌పేట హాస్టళ్లలో చదువు కొంటూనో, ఉద్యోగాలు చేస్తూనో వుండే యువతులు వార్డన్లకు మస్కా కొట్టి రాత్రి వేళ బరితెగించి ప్రియుళ్లతో తిరుగుతారని, అమ్మాయిల ఎదపైనే అబ్బాయిల చూపు వుంటుందని, నడువం పులు చూసి సెక్సువల్‌గా వూహించుకొంటారని పబ్లిక్‌గా చూపిన సన్నివేశాలు పెడత్రోవ పట్టించే విధంగా వున్నాయి. రకరకాల ముద్దులపై హాస్టల్‌లో యువతుల చర్చ, హీరోతో హీరోయిన్ తప్పు చేద్దామని తెగబడడం దీనికిగాను బురఖాలో రావడం సమర్థ నీయంగా లేదు. ప్రేయసీ ప్రియుల కలయిక సందర్భంగా పాడు కొనే నిజమేగా పాట చిత్రీకరణ మళయాళ మసాలా చిత్రాన్ని గుర్తుకు తెస్తుంది. దర్శకుడే వ్రాసిన చాల్లేరా బాబు ఫోను అరిగి పోతుంది. స్కానింగ్ అయ్యిందా? స్టాండ్‌బైగా వుంచుకోమ్మా?? నీ బలుపెంత??? ఫోన్‌లో పేరు చూస్తేనే వైబ్రేషన్, బాడీలో కెమికల్ రియాక్షన్ వంటి మాటలకు సెన్సార్ సభ్యులు నిద్రపోతూ అనుమ తిచ్చారా అనే అనుమానం కలుగుతుంది. తూనీగలా వున్నావులే, నీ నవ్వులే క్రానికల్స్ పాటలు ఏదో సినిమాలో విన్నట్లు అనిపిస్తాయి. పెదవుల్లో ఆపిల్ జ్యూస్ ఐటెమ్ పాటలో మధుశర్మ మాస్‌ను మర పింపజేస్తుంది.

ఇక చిత్రకథలోనికి వెళ్తే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తుండే శ్రీను(వరుణ్ సందేశ్) తాను మొదటి భార్యను ఎందుకు వదిలేసా నన్న విషయాన్ని తనతో రెండో పెళ్లికి సిద్ధమైన నిమిషా(నిషాషా)కు వివరించనారంభించడంతో కథ మొదలవుతుంది. ఇంకో వైపు శ్రీను మొదటి భార్య అవంతిక(నిషా అగర్వాల్) కూడా తనతో రెండో పెళ్లికి సిద్ధపడిన వాడికి తమ గూర్చి లోతుగా చెప్పనారంభిస్తుంది. శ్రీను ఉద్యోగం కోసం వెతుక్కొంటుండే రోజుల్లో బాపట్ల నుంచి హైదరాబాద్‌లోని అమీర్‌పేట ప్రాంతంలో లేడీస్ హాస్టల్‌లో అవం తిక దిగుతుంది. ఓ జెరాక్స్ సెంటర్‌లో వీరిద్దరి పరిచయం జరుగు తుంది. ఆమె ఇచ్చిన రూపాయితో కలిసొచ్చి ఉద్యోగం వచ్చిందని శ్రీను ఆమె వెనుకబడతాడు. హాస్టల్‌లో సహధ్యాయులకంతా ఓ ప్రియుడుండడంతో అవంతిక సైతం అదే మార్గంలో నడుస్తుంది. శ్రీనుతో చెట్టాపట్టాలేసుకొని తిరుగుతుంది. పార్కులు, ఇంటర్నెట్ సెంటర్లలో మాటలు, చేతులు కలుపుకొంటారు. ఇం కాస్త ముందు కెళ్లి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వెళ్లే దారిలో కారు ఆపి ముద్దులు పెట్టుకొంటారు. ఆ తర్వాత తప్పు చేద్దామన్న తెగింపుకు వచ్చి చేసేస్తారు. చేశాక పెద్ద లకు తెలియకుండా ఇద్దరూ రిజిష్టర్ మ్యారేజ్ చేసు కొంటారు. మోజు తీరాక ఓ రాత్రి భార్యాభర్తల మధ్య చిన్న విషయమై రేగిన గొడవ చిలికి చిలికి తుఫా నులా మారుతుంది. రూమ్‌కు పిలవగానే వచ్చావ్... ఇంతకు ముందు ఇంతేనా అంటాడు శ్రీను. అంతే సివంగిలా రెచ్చిపోయిన అవంతిక ఆడవాళ్లను నీచంగా మాట్లాడకు అని ఇంటి నుంచి వెళ్లి పోతుంది. కొన్నాళ్లకు మరో పెళ్లికి సిద్ధపడిన శ్రీను, అవంతికలు తమ గూర్చి పూర్తి వివరాలు చెప్పను సిద్ధపడినా విన్నవారి ఒళ్లు గగుర్పాటుకు లోనవుతుంది. కొత్త జంటలు రిజిష్టార్ ఆఫీసు వరకు వెళ్లి వెనక్కు వస్తారు. ఇంతలో పాత ప్రేమికుల్లో మార్పు వచ్చి ఒకటవ్వడంతో ఏమైంది ఈ వేళ ముగుస్తుంది.

చిత్ర సమీక్ష

ఆనకట్టపై విచారణకు డిమాండ్!

కోటంరెడ్డి చెప్పిన బిగ్‌బాస్ ఎవరు?



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి.

నెల్లూరు పెన్నా ఆనకట్ట తెగిపోవడానికి జిల్లాకు చెందిన బిగ్‌బాస్ అని పిలవబడే రాజకీయనాయకుని బినామీ కాంట్రాక్టరే కారణమని రాజీవ్‌భవన్ నేత కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి విలేకరుల సమావేశంలో ఆరోపించారు. ఈ వ్యవహారంపై వెంటనే సిబిసిఐడి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ కాంట్రాక్టర్‌కు 30కోట్ల రూపాయలను మొబిలైజేషన్ అడ్వాన్స్ క్రింద ఇచ్చినా ఆయన సగం పని కూడా చేయలేదన్నారు. చేసిన కొద్దిపాటి పనిని కూడా నాసిరకంగా చేయడం వల్ల ఈ దుస్థితి దాపురించిందన్నారు. ఈ వ్యవహారమై పలుమార్లు పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్ల వల్ల ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ కట్ట కొట్టుకపోయి తెగినందువల్ల నెల్లూరు పట్టణ ప్రజలు మంచినీటికై ఇబ్బందులు పడాల్సి వస్తోంది. సర్వేపల్లి, జాఫర్‌సాహెబ్ కాల్వల ద్వారా పంటలకు నీటి సరఫరా ఆగి నారుమళ్లు ఎండిపోయే అవకాశం వుందని శ్రీధర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

నటనకు స్వస్తి!

ఎవర్‌గ్రీన్ హీరోయిన్‌గా గుర్తింపు పొందిన వాణిశ్రీ 21తేది నెల్లూరు వచ్చారు. టౌన్‌హాల్‌లో జరిగిన అంజనీ డాన్సు అకాడమీ 30వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనడమే కాదు మనసు విప్పి మాట్లాడారు. హీరోయిన్‌గా సుదీర్ఘకాలంగా నటించాక పెళ్లి చేసుకొని కొన్నాళ్లు నటించలేదు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ కొనసాగించాను. మళ్లీ ఇంకో ఇన్నింగ్ కొనసాగించనని తేల్చి చెప్పారామె. నేను నెల్లూరు ఆడపడచును; రేబాల వారి వీధిలో పెరిగాను. ఉస్మాన్‌సాహెబ్‌పేట



డ్యాన్స్ అకాడమీ వార్షికోత్సవ సభలో మాట్లాడుతున్న నటి వాణిశ్రీ.

లోని బండి సుబ్బరామయ్య స్కూల్‌లో చదువుకొన్నాను. బాల్యం నుంచి సాధన చేస్తే ఎవరైనా సరే గొప్పస్థాయికి ఎదుగుతారని, తాను కూడా మూడవ ఏట నుంచే భరతనాట్యం నేర్చుకొన్నానంది. హోటళ్ల సంఘం నేత అమరావతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ వాణిశ్రీ తన నటన ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలచిపోయిందన్నారు. మురళీకృష్ణ 70 హోటల్ మేనేజింగ్ డైరెక్టర్ వీరిశెట్టి హజరత్‌బాబు, సురభి గాయత్రి, అమ్మాఫర్నీచర్ అధినేత సుధాకర్‌రెడ్డి, అంజనీ డాన్సు అకాడమీ అధినేత అంజనీకుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



వెంకటగిరి మాజీ మండలాధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది పి.సత్యనారాయణ జెట్టి ఏకైక కుమారుడు జయప్రకాష్ - రాధికల వివాహం నవంబర్ 17వ తేది కాళహస్తిలోని ప్రకాష్ కళ్యాణ మండపంలో జరిగింది.



పొట్టేపాళెం మాజీ సర్పంచ్ ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి కుమారుడు అచ్యుత శంకరరెడ్డి - సుమతిల వివాహం నవంబర్ 12వ తేది నెల్లూరు మినీబైపాస్‌రోడ్డులోని జి.వి.ఆర్ గ్రాండ్ కళ్యాణ మండపంలో జరిగింది.

• రజకుల సమస్యలు తీరుస్తాం!

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో జిల్లా రజక సమాఖ్య కార్యాలయాన్ని రూరల్ శాసన సభ్యుడు ఆనం వివేకానందరెడ్డి, శాసన మండలి సభ్యుడు బూదాటి రాధయ్య కలసి ప్రారంభించారు. అనంతరం వివేకానందరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 125 సంవత్సరాలు జరుగుతున్న వేళ రజక సమాఖ్య కార్యాలయం పెట్టడమానందకరమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అణగారిన కులాలు అభివృద్ధి పథాన పయనిస్తున్నాయన్నారు. శాసనమండలి సభ్యుడు బూదాటి రాధయ్య మాట్లాడుతూ రజకులు ఈ కార్యాలయం ద్వారా జిల్లా నలుమూలల్లోని రజకుల సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. రజక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు వింజమూరు మస్తాన్‌బాబు మాట్లాడుతూ రజకుల సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, వున్నతాధికారులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన



స్టోన్‌హౌస్‌పేటలో రజక సమాఖ్య కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకా. ప్రక్కన ఎమ్మెల్సీ బూదాటి రాధయ్య.

కాంగ్రెస్ నాయకులు సి.హెచ్.ఆంజనేయులు, ఉదయగిరి బ్రహ్మయ్య, చదలవాడ రమణయ్య, బాలకోటేశ్వరరావు, పి.రాధాకృష్ణ, సి.హజరత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



నెల్లూరు ఇందిరాభవన్ రోడ్డులో విజయ లాబొరేటరీ నిర్వాహకుడు డాక్టర్ ఎమ్. పెంచలరెడ్డి కుమార్తె డాక్టర్ విజయలక్ష్మి - డాక్టర్ రాజశేఖర్‌రెడ్డిల వివాహం నవంబరు 18వ తేది అనిల్ గార్డెన్స్‌లో జరిగింది.



ధర్నా చేస్తున్న యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కోటీశ్వరరెడ్డి.

జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కొండాయపాళెంలోని సాక్షి దినపత్రిక ప్రచురణ కేంద్రం వద్ద 21తేది ధర్నా చేశారు. ఎఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీకి వ్యతిరేకంగా సాక్షి టివిలో ప్రసారమైన ప్రత్యేక కార్యక్రమం దారుణమని జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పేర్నేటి కోటీశ్వరరెడ్డి ఆరోపించారు. రాజీవ్‌గాంధీ మరణాంతరం చుక్కానిలేని నావలా వుండిన కాంగ్రెస్ పార్టీని సోనియాగాంధీ విజయపథాన నడిపించారు. మూడు పర్యాయాలు ప్రధానమంత్రి పదవి చేపట్టే అవకాశమొచ్చినా పదవి కన్నా ప్రజాసేవ ముఖ్యమని పదవిని తృణప్రాయంగా త్యజించారు. అటువంటి ఆదర్శనేతను అవహేళన చేసే కథనాన్ని ప్రసారం చేయడం సరికాదన్నారు. ధర్నా ప్రాంతానికి సాక్షి దినపత్రిక మేనేజర్ వచ్చి యువజన కాంగ్రెస్ నాయకుల సూచనలను యాజమాన్యం దృష్టికి తీసుకవెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆమ్‌ఆద్మీకా సిపాయి కోఆర్డైనేటర్ తూపిలి రాధాకృష్ణారెడ్డి, జహంగీర్, తూపిలి రామచంద్రారెడ్డి, మునిరాజా, సూరిశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి ఆఫీసు వద్ద యూత్ కాంగ్రెస్ ధర్నా!

నెల్లూరులో డయాబెటిస్ క్లబ్!

షుగర్ వ్యాధిగ్రస్తుల సందేహాలు తీర్చే వేదిక

ప్రజల్లో మధుమేహవ్యాధి గూర్చి అవగాహన కల్గించేందుకు డాక్టర్ ఈదూరు సుధాకర్ డయాబిటిస్ క్లబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుమేహ ఆరోగ్య దీపికను నెల్లూరు మెడికల్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ కృష్ణమోహన్‌రావు ప్రారంభించారు. డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ వందమంది షుగర్ పేషంట్లలో 20మందికి కూడా వ్యాధిపట్ల అవగాహన లేదు. జిల్లాలో నాలుగు లక్షల మంది షుగర్ వ్యాధిగ్రస్తులున్నారు. వీరు షుగర్ ఎందుకు వస్తుంది. వస్తే ఏం చేయాలి, రాకుండా ఏం చేయాలి? మధుమేహాన్ని అదుపులో ఎలా పెట్టుకోవాలనేది తెలియక వ్యాధిని ముదర పెట్టుకొంటున్నారు. వ్యాధిపై అన్ని విషయాలు చర్చించేందుకు ఒక వేదిక వుండాలని డయాబెటిస్ క్లబ్‌ను స్థాపించినట్లు చెప్పారు.

ముళ్లకిరీటం

మొదటి పేజీ కొరవ

యంలో కూడా ఆతృత చూపలేదు. అన్ని తతంగాలూ ముగిసిన తర్వాత, సోనియమ్మ నుంచి లాంఛన ప్రాయంగా అనుమతి తీసుకొన్న తర్వాత, ప్రణబ్ ముఖర్జీ పత్రికల వారి దగ్గర కిరణ్‌కుమార్ రెడ్డిని ప్రకటించిన తర్వాత, తీరిగ్గా, నింపాదిగా, ఇంట్లో నుంచి బయటకు వచ్చాడు కిరణ్‌కుమార్ రెడ్డి. కాగల కార్యం గంధర్వుడు చేస్తున్నప్పుడు, ఆయాసం ఎందుకన్నట్లుగా వుండింది కిరణ్ ధోరణి.

కొందరికి ముఖ్యమంత్రిత్వమనేది జీవిత కాలం కల. వైఎస్.రాజశేఖర్ రెడ్డి వంటి వాడే దాదాపు ఇరవై ఏళ్లపాటు చకోరపక్షి వలె అందు కోసం ఎదురు చూశాడు. నానాపాట్లు పడ్డాడు. అంత వున్నతమైన పదవిని అంత అనాయాసంగా దక్కించుకోవడం ద్వారా చరిత్ర సృష్టించాడు కిరణ్ కుమార్ రెడ్డి. ఆ పదవికి, ఆ ఔన్నత్యానికి అన్ని విధాలా అర్హుడు కావడం వల్ల ఆయన పదవీయోగం పట్ల రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల నుంచి హర్షామోదాలు వ్యక్తమౌతున్నాయి.

నిష్కలంక వర్తనుడు

కిరణ్‌కుమార్ రెడ్డి నిష్కలంక చరిత్రుడు. సమకాలీన రాజకీయవాదులలో, మరీ ముఖ్యంగా కాంగ్రెస్‌వాదులలో కన్పించే చాలా అవలక్షణాలు కిరణ్‌లో లేవు. 1989 నుంచి ఎమ్మెల్యేగా, చీఫ్ విప్‌గా రాజకీయ ప్రాభవంలో మెలుగుతున్నప్పటికీ, కిరణ్ మీద ఒక్క అవినీతి ఆరోపణ లేదు. రాష్ట్రాన్ని దోచుకొని తినే వారికి స్వర్ణయుగమని చెప్పాల్సిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో, అధికార పీఠానికి అతి దగ్గరగా మెలగిన వారిలో కిరణ్‌కుమార్ రెడ్డి కూడా ఒకడు. కానీ ఏ రోజు కూడా ఆయన ఆ పాపానికి ఒడిగట్టినట్లు ఎవరూ వేలెత్తి చూపలేదు. కిరణ్ కుమార్ రెడ్డికి కమిషన్ ముట్టచెప్పి వచ్చామని చెప్పుకోగల్గిన కాంట్రాక్టర్ ఒక్కడు కూడా లేడంటే, ఆ ఐదేళ్లపాటు గంజాయి వనంలో తులసి మొక్క వలె బ్రతకడానికి కిరణ్ ఎంత నిగ్రహం పాటించి వుంటాడో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు మన రాష్ట్రానికి ఇటువంటి నిష్కలంక వర్తనుడి అవసరం చాలా వుంది.

రాజకీయ యోధుడు

ఎంత నీతిపరుడో, అంతటి రాజకీయ యోధుడు కూడా కావడం కిరణ్‌కుమార్ రెడ్డి ప్రత్యేకత. చిత్తూరుజిల్లా రాజకీయాలలో చంద్రబాబు నాయుడితో దశాబ్దాల తరబడి రాజీలేని పోరాటం చేస్తూ వున్నాడు. తొమ్మిదేళ్లపాటు చంద్రబాబు అధికారంలో దేదీప్యమానంగా వెలుగొందిన రోజులలో కూడా తల దించలేదు. సర్దుబాటుకు సిద్ధపడలేదు. ఆ తర్వాత కూడా అంతే. అందుకు కారణం – ఆయన కుటుంబ నేపథ్యం. ఆయన తండ్రి నల్లారి అమర్‌నాథ్‌రెడ్డి నిఖార్సైన రాజకీయవాది. ఇందిరమ్మతో సాన్నిహిత్యం, పివి.నరసింహారావుతో సాంగత్యం కల్గిన వాడాయన. ఎమ్మెల్యేగా, మంత్రిగా రెండు దశాబ్దాలపాటు చిత్తూరుజిల్లా రాజకీయాలను తన కొనగోటి వేలితో తిప్పాడు. పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి వంటి వెనుకటితరం రాజకీయధీరుడిని ఎదిరించి నిలబడినవాడు. తండ్రి నుంచి ఆ సులక్షణాలు వారసత్వంగా పొందాడు కిరణ్‌కుమార్ రెడ్డి. అందువల్లనే ఆయన ఎన్నో రకాల ఆటుపోట్లను ధైర్యంగా ఎదుర్కొన్నాడు. ధీరోదాత్తంగా నిలిచాడు.

ముళ్లకిరీటం

అయితే ఎన్ని చెప్పినా, కిరణ్‌కుమార్ రెడ్డికి ఈ ముఖ్యమంత్రిత్వం ముళ్ల కిరీటమే తప్ప, పూల పాన్పు కాదు. ఒక విధమైన విపత్కర పరిస్థితులలో కిరణ్‌కుమార్ రెడ్డిని ఈ పదవికి ఎంపిక చేసింది అధిష్టానం. అలివిమాలిన బాధ్యతలు మోసేవాడి కోసం కాగడా వేసి వెతికి మరీ ఆయన్ను ముగ్గులోకి దించింది సోనియాగాంధీ. కిరణ్‌కుమార్‌రెడ్డి భుజాల మీద రెండు భరించలేని బరువులు పెడుతున్నారు. మొదటిది – తెలంగాణ, రెండవది – జగన్. రెండూ కొరుకుడు పడని సమస్యలే. సరిగ్గా నెల రోజుల తర్వాత తెలంగాణా రావణ కాష్టం మరొకసారి అంటుకోనున్నది. దాని ప్రభావం ఎట్లా వుంటుందో ఎక్కడ వరకు ప్రాకుతుందో ఎవరూ వూహించలేక పోతున్నారు. జగన్ సంగతి జగమెరిగిన సత్యం. కాంగ్రెస్ అధినాయకత్వంతో గిల్లి కజ్జాలు పెట్టుకొంటున్నాడు. కోరి కొరివితో తలగోక్కోవడానికి ఉత్సాహపడుతున్నాడు. రాజశేఖర్‌రెడ్డి కుమారుడిగా జగన్‌తో యుద్ధం చాలా సున్నితమైన సమస్య. కానీ అధిష్టానం ఆ విషయంలో చాలా స్పష్టంగా వుంది. కిరణ్‌కుమార్ రెడ్డి భుజం మీద తుపాకి పెట్టి జగన్ మీద కాల్పులు జరపాలనే నిర్ణయంతో వుంది. ఆ క్లిష్టమైన సమస్యను ఎదుర్కోవడం కిరణ్ సమర్థతకు, ప్రతిభకు, రాజకీయ అవగాహనకు, అనుభవానికి పెద్ద పరీక్ష.


మరొకప్రక్క రోశయ్య గత ఏడాది కాలంలో రాష్ట్రాన్ని కంపు కంపు చేసి పెట్టాడు. ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, బిఇడి పట్టభద్రులు, చివరకు ఆటో డ్రైవర్లు కూడా ఆందోళన బాట పట్టి వున్నారు. రాష్ట్రంలో ఎక్కడా ఏ వర్గమూ శాంతితో లేదు. అంతా అశాంతే. ఆ మంటలు చల్లార్చడం పెద్ద సవాలు క్రిందే లెక్క

నెల్లూరు అల్లుడు

కిరణ్‌కుమార్‌రెడ్డి నెల్లూరు అల్లుడు. ఆయనకు నెల్లూరు జిల్లాతో పలురకాల బాంధవ్యం వుంది. ప్రసిద్ధుడైన పోలీసు అధికారి రామచంద్రారెడ్డి కుమార్తె ఆయన అమ్మ. డిజిపి పదవికే గౌరవం తెచ్చిన ఆంజనేయరెడ్డి ఆయనకు చిన్నాయన. హోటల్ రంగంలో ఎంతో ఉన్నతికి వచ్చిన నెల్లూరీయుడు, బెంగుళూరు ఆర్ఆర్ హోటల్ అధినేత రమణారెడ్డి కుమార్తె ఆయన భార్య. మాజీ ఎమ్మెల్యే జెకె.రెడ్డి కూడా కిరణ్‌కుమార్ రెడ్డికి దగ్గర బంధువు. ఇన్నిరకాల బాంధవ్యం పెనవేసుకొన్నవాడు కాబట్టి, పుట్టింది చిత్తూరు జిల్లాలో అయినా కిరణ్‌కుమార్ రెడ్డిని నెల్లూరు జిల్లా వాసిగా కూడా పరిగణించవచ్చు. అందువల్ల ఆయన పట్ల ఈ జిల్లాలో ప్రత్యేక ఆదరం వ్యక్తమౌతున్నది.

నేదురుమల్లికి దత్తపుత్రుడు

ఈ బాంధవ్యంతో పాటు, రాజకీయాలలో మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దనరెడ్డితో కూడా కిరణ్‌కుమార్ రెడ్డికి దగ్గరి చుట్టరికం వుంది. ఒకరకంగా ఆయన జనార్దనరెడ్డికి రాజకీయ దత్తపుత్రుడు. కిరణ్ తండ్రి నల్లారి అమర్‌నాథ్‌రెడ్డి, జనార్దనరెడ్డి మంచి స్నేహితులు. మంత్రులుగా ఉన్నప్పుడు ఇద్దరి ఇళ్లు పక్క పక్కనే వుండేవి. ఒకరి ఇంట్లో వంటలు మరొకరి ఇంటికి ఎగుమతి, దిగుమతి జరుగుతుండేవి. అప్పట్లో కిరణ్ పసివాడు. అమర్‌నాథ్‌రెడ్డి హఠాత్ మరణంతో, కిరణ్‌ను రాజకీయంగా అక్కున చేర్చుకొన్నాడు జనార్దనరెడ్డి. వారి మధ్య ఆ అనుబంధం, అనురాగం ఇప్పటికీ కొనసాగుతూనే వున్నాయి.



మంత్రిత్వం ఎవరికి?

16వ పేజీ కొరవ

ఏదో బీరకాయ పీచు బంధుత్వం కూడా వుంది. కానీ ఇప్పుడు అవేవీ పని చేసే సూచనలు కన్పించడం లేదు. అందుకు కారణం – చిత్తూరుజిల్లా రాజకీయాలలో రామనారాయణరెడ్డి అదన ప్రసంగిత్వం. వైఎస్ పాలనలో, రెండేళ్లపాటు చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా పని చేశాడు రామనారాయణరెడ్డి. ఆ జిల్లాలో కిరణ్‌కుమార్‌రెడ్డికి, పీలేరు రామచంద్రారెడ్డికి ఉప్పులో నిప్పు సంబంధం. కీలకమైన కొన్ని సందర్భాలలో రామనారాయణరెడ్డి, కిరణ్‌ను వదలి పీలేరు రామచంద్రారెడ్డి పక్షం వహించాడు. అది కిరణ్‌కు చాలా మనస్థాపం కల్గించింది. వైఎస్‌తో ఒకటి రెండుసార్లు ఫిర్యాదు కూడా చేశాడు. అప్పటి నుంచి వారి మధ్య అంత సఖ్యత లేదు.

మరొకప్రక్క ఇప్పటి మంత్రివర్గ రూపకల్పనలో కెవిపి రామచంద్రరావు మాట ఎంతవరకు చెల్లుబాటు అవుతుందనేది సందేహం. తన సలహాదారు పదవిని కాపాడుకోవడానికే చాలా ఆయాసపడాల్సిన పరిస్థితి వుంది కెవిపికి.

కిరణ్‌కుమార్‌రెడ్డికి, నేదురుమల్లి జనార్దన రెడ్డికి వున్న అనుబంధం రీత్యా నెల్లూరుజిల్లా విషయంలో జనార్దనరెడ్డి అభిమతానికి విరుద్ధంగా వ్యవహరించకపోవచ్చు. అదే జరిగితే, రామనారాయణ రెడ్డి పదవికి ఎసరు వచ్చినట్లే లెక్క. కెవిపి మంత్రాంగం ఫలిస్తే చెప్పలేము.

ప్రభాకర్‌రెడ్డికి ఈసారి ఏ అననుకూలతలు లేవు. కిరణ్‌కుమార్‌రెడ్డితో రాజకీయంగా చాలా దగ్గరి సంబంధాలు నెరపుతున్నాడు ప్రభాకర్‌రెడ్డి. ముఖ్యమంత్రి అయిన తర్వాత చొరవ చూపడం కాదు, అంతకు చాలాకాలం నుంచి వారి మధ్య సయోధ్య వుంది. తనను ముఖ్యమంత్రిగా ఎంపిక చేసినట్లు తెలియగానే, ఢిల్లీ నుంచి వచ్చిన ప్రణబ్ ముఖర్జీని కలవడానికి బయలుదేరిన కిరణ్‌కుమార్ రెడ్డి, తన కార్లో ప్రభాకర్‌రెడ్డిని పక్కన కూర్చొబెట్టుకొని బయలుదేరాడు. తిరిగి ఇల్లు చేరే వరకు, ఎక్కడకి వెళ్లినా ఇద్దరూ కలిసే వున్నారు. నెల్లూరు జిల్లాలో తన రాజకీయ ప్రాధాన్యతలు ఎట్లా వుంటాయో సూచన ప్రాయంగా తెలపడానికే కిరణ్ ఈ అవకాశాన్ని వాడుకొన్నారని చెప్పున్నారు. ప్రభాకర్ రెడ్డికి నేదురుమల్లి జనార్దనరెడ్డి పూర్తి సహాయసహకారాలు వున్నాయి. కిరణ్ బంధువులందరూ ప్రభాకర్‌రెడ్డికి కూడా బంధువులే.

ఏ కోణం నుంచి చూసినా ఈసారి త్రాసు ఆదాల ప్రభాకర్‌రెడ్డి వైపే మొగ్గేట్లు కన్పిస్తున్నది. ఆ తర్వాత ఆయన అదృష్టం.

నెల్లూరు ముచ్చట్లు

3వ పేజీ కొరవ

బర్ 20వ తేదీన ప్రయోగించేందుకు శాస్త్రవేత్తలు సిద్ధం చేస్తున్నారు. ఇస్రో ఛైర్మన్ రాధాకృష్ణన్ ఈ ప్రయోగంపై శాస్త్రవేత్తలతో చర్చించారు. డిసెంబర్ 20వ తేదీన దీనిని ప్రయోగించాలని నిర్ణయించారు. ఆ నెలలో వర్షాలుపడే అవకాశం వుండడంతో ఇంకా ప్రయోగంపై తుది నిర్ణయం తీసుకో లేదు.

శాంతి కోసం పూజలు

లోక శాంతిని కోరుకొంటూ నెల్లూరు టౌన్ హాలులో మాచవోలు రాజశేఖరశాస్త్రి ఆధ్వర్యంలో పూజలు, నవగ్రహాలు, ద్విక్పాలకుల పూజలు జరుగుతున్నాయి. కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతి స్వామి విచ్చేసి ఈ కార్యక్రమాలను జరిపించారు. ఈ సందర్భంగా టౌనుహాలు ప్రవేశ ద్వారం వద్ద సప్తద్వారాలను, వెంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవార్ల చిత్రాలను ఏర్పాటు చేయడం ఆకట్టుకొంది.

తనికెళ్ల భరణికి సత్కారం

బహుముఖ ప్రజ్ఞాశాలి తనికెళ్ల భరణి సినీ పరిశ్రమలో ప్రవేశించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నెల్లూరులోని హరివిల్లు క్రియేషన్స్ 28వ తేది టౌన్‌హాల్‌లో ఆయన్ను సత్కరిస్తుంది. ఈ కార్యక్రమంలో సినీ రచయిత వెన్నెల కంటి, అమరావతి హోటల్ అధినేత కృష్ణారెడ్డి, మురళీకృష్ణ – 70 హోటల్ ఎమ్డీ వీరిశెట్టి హజరత్ బాబు, మిమిక్రీ కళాకారుడు రవి పాల్గొంటారు. కార్యక్రమానికి ముందు దోర్నాల హరిబాబు బృందం నవ్వుల హరివిల్లు, సిటీ క్లబ్, అంజనీ డ్యాన్స్ అకాడమీ, డేంజరస్ గాయ్స్ రాజు బృందాల నృత్య విభావరి వుంటుంది. ఈ కార్యక్రమానికి అందరినీ తరలి రమ్మంటున్నాడు నిర్వాహకుడు దోర్నాల హరిబాబు.

హాకీ పోటీలకు చంద్రారెడ్డి కాలేజి!

అంతర విశ్వ విద్యాలయాల పరిధిలో జరిగే హాకీ టోర్నమెంటుకు ఎస్వీ యూనివర్శిటీ తరపున నెల్లూరు చంద్రారెడ్డి డిగ్రీ కాలేజి విద్యార్థులు బి.రాజేష్, ఎ.అనిల్‌కుమార్‌లను ఎంపిక చేశారు. తిరుపతిలో ప్రాక్టీస్ అనంతరం డిసెంబర్ 6వ తేది కోయంబత్తూరులో జరిగే అంతర విశ్వవిద్యాలయాల టోర్నమెంట్‌లో పాల్గొంటారని కరస్పాండెంట్ కె.ప్రతాప్‌రెడ్డి చెప్పారు.

• ఉద్యోగుల సమ్మెతో

ప్రభుత్వ కార్యాలయాలు వెల వెల!



ఉద్యోగుల సామూహిక సమ్మెతో ఖాళీగా వున్న జడ్పీ కార్యాలయం.

చిరకాలంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం నుంచి సరైన హామీ లభించకపోవడంతో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఉద్యోగులు సెలవుపెట్టి రాజధానిలో చేపట్టిన ర్యాలీలో వెళ్లి పాల్గొన్నారు.

జిల్లాలోని వివిధ ప్రభుత్వశాఖల ఉద్యోగులు ఈనెల 23వ తేది సెలవు పెట్టి సమ్మెలో పాల్గొనడంతో ప్రభుత్వ కార్యాలయాలు వెలవెలబోయాయి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేయాలని, పట్టణ ప్రాంతాల్లో నివాసం వున్నవారికి 20శాతం, మండల కేంద్రాల్లో పనిచేసే వారికి 15శాతం హెచ్ఆర్ఎ ఇవ్వాలని కాంట్రాక్టు సిబ్బందిని క్రమబద్ధీకరించాలన్న డిమాండ్లతో ఉద్యోగుల ఐక్యకార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఇటీవల జిల్లాకేంద్రంలో ఆందోళన చేపట్టారు.

ప్రభుత్వం నుంచి సరైనహామీ లభించక పోవడంతో రాష్ట్రకమిటీ పిలుపు మేరకు రాజధానిలో చేపట్టే ర్యాలీ, ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు తరలి వెళ్లారు. రెవెన్యూ సర్వీసెస్, ఎన్జీఓ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అత్యవసర విభాగాలైన వైద్య, ఆరోగ్య శాఖ తప్ప మిగిలిన అన్ని శాఖల వుద్యోగులు సామూహిక సెలవుపై వెళ్లారు. నిత్యం రద్దీగా కనిపించే ఖజనాశాఖ, పౌరసరఫరాలశాఖ, రెవెన్యూ కార్యాలయాలు సిబ్బంది లేకపోవడంతో ఖాళీగా దర్శనమిచ్చాయి.


వుద్యోగ సంఘాల డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపకపోవడంపై వుద్యోగ సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఖాళీ పోస్టులు భర్తీ చేయకపోవడంతో సిబ్బందిపై అదనపు పనిభారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పని భారం అధికం కావడంతో ఒత్తిడికి గురికావాల్సి వస్తుందని వాపోయారు. దీంతో ప్రజలకు అవసరమైన పనులను సకాలంలో చేయలేకపోతున్నట్లు వారు చెబుతున్నారు. ప్రతి నెల జిల్లావ్యాప్తంగా 10మంది వరకు పదవీవిరమణ చేస్తున్నారు. దీంతో మరిన్ని పోస్టులు ఖాళీ ఏర్పడుతున్నాయి.

ప్రజలకు ఇబ్బందులు

ప్రభుత్వ ఉద్యోగులందరూ సెలవు పెట్టి సమ్మెలో పాల్గొనడంతో ప్రభుత్వ కార్యాలయాలు బోసిపోయి కనిపించాయి. వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వెళ్లిన ప్రజలు ఇబ్బంది పడక తప్పలేదు. గత పది రోజుల నుంచి జిల్లా ఖజానా కార్యాలయంతోపాటు ఉపఖజానా కార్యాలయాల్లో అన్ని రకాల బిల్లులు నిలిచిపోయాయి. రాష్ట్రప్రభుత్వం చెల్లింపునకు ఉత్తర్వులు 22న ఇవ్వడం జరిగింది.

23వ తేది సిబ్బంది సమ్మెలో వుండడంతో బిల్లులు మంజూరుకు నోచుకోకుండాపోయాయి. జిల్లాలోని ఉద్యోగులు ఉద్యమ బాట పట్టడంతో పనులు స్తంభించిపోయాయి. సిబ్బంది సమ్మెలో పాల్గొనడంతో, ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేక పోయారు. ఉన్నతాధికారులు మాత్రమే కార్యాలయాలకు పరిమితం కావాల్సి వచ్చింది.

నిద్ర గూర్చి నిశితంగా చెప్పారు!



'నిద్ర' మీద కూడా ఒక పుస్తకమా? మాకు తెలీదా? అని ఎవరైనా అనుకొంటే అది అపోహే. డాక్టర్ శ్రీనివాస తేజ ఈ రెండువందల పుటల పుస్తకంలో నిద్రకు సంబంధించిన అనేక పార్శ్వాలను సులభమైన భాషలో ఆవిష్కరించారు. ఈ పుస్తకానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అఖిలభారత అధ్యక్షులు డాక్టర్ సమరం పరిచయ వాక్యాలు రాయడం మరింత గౌరవాన్ని కలిగించింది.

ఈ పుస్తకంలో 39 భాగాలున్నాయి. నిద్ర సమస్య ఉన్నవారు, లేనివారు అన్ని భాగాలు చదివి తీరాల్సిందే. పుస్తకంలో ఆ చదివించే గుణం పుష్కలంగా వుంది. గహనమైన శాస్త్ర విషయాలను పెద్దగా శాస్త్ర పరిభాష వాడకుండా డాక్టరుగారు పరిచయం చేశారు.

ఈ పుస్తకం అంతా చదివిన తర్వాత అందులోని కొన్ని ముఖ్యవిషయాలు చెప్పాలనిపించింది. వ్యాయామానికి, శరీర శ్రమకు నిద్రకు సంబంధం వుంది. వ్యాయామం మనల్ని రోజంతా చురుగ్గా ఉంచుతుంది. రాత్రి పడుకోగానే నిద్ర పట్టేట్లు చేస్తుంది. పడగ్గది, మంచం, పడక, పడగ్గదిలో వెలుగు పరిమాణం వగైరాల మీద శ్రద్ధ పెట్టాలి. తిన్న వెంటనే పడుకోకూడదు. తిన్న తరువాత కనీసం గంట సమయం ఉండేట్టు చూసుకోవాలి. నిద్రమాత్రలు, సొంత వైద్యాలకన్నా డాక్టర్ సలహా ప్రకారం నడుచుకోవటం మేలు. మనసుకు విశ్రాంతి నిచ్చే సంగీతం వినడం వల్ల మనసు ప్రశాంతంగా ఉండి నిద్ర పడుతుంది. ఉదయం ఉత్సాహంగా ఉండటమే మంచి నిద్ర పట్టిందని చెప్పడానికి నిదర్శనం. మత్తుపదార్థాలు, మద్యం నిద్రకు దోహదం చెయ్యవు. మంచి నిద్రను (రెమ్) పాడు చేస్తాయి. తెల్లవారుఝామున మెలకువ వస్తే, మంచి నిద్ర చెడిపోతుంది. ఇట్లా చెప్పుకొంటూ పోతే చాలా విషయాలు చెప్పాలి.

డాక్టరుగారు ఈ పుస్తకం రాయడంలో ప్రజల వ్యవహారం నుంచి చాలా పదాలు తీసుకొన్నట్లు చెప్పారు. కొన్ని భావాలు చెప్పడానికి కొత్త పదాలు తయారు చేశారు. నేటివిటికి 'తావికం' స్లీప్ ఎఫిషియస్సీకి 'నిద్రభావ' స్టిక్కర్స్‌కు రేడియం అతుకులు వంటి పదాలు వాడారు. సి.డిని కుదింపు పలక అన్నారు. నామటుకు సి.డి అంటేనే సులభంగా తెలుస్తుంది; మా ఇంట్లో ఉన్న మూడేళ్ల పాపక్కూడా, ఒక దేశంలో నూతనావిష్కరణలు జరిగినప్పుడు ఆ భాషా వ్యవహార భాషలో నుంచి కొత్త పదాలు పుట్టుకొస్తాయి. 'టికట్'ను ఏమంటాం? అమెరికాలో యోగా, గురు, పండిట్ వంటి పదాలు మంచి నీళ్ల ప్రాయంగా వాడడం విన్నాను. 'సుషుప్తి' అంటే గాఢ నిద్ర, ఇలాంటివే కొన్ని పదాలు, తత్వశాస్త్రంలో ఇతరత్రా వాడుకలో ఉన్నాయి. వాటిని వాడుక చేయడానికి డాక్టర్ గారికి ఉన్న అభ్యంతరం ఏమిటో?

ఇంకొక్క విషయం కూడా ప్రస్తావించి ఈ సమీక్ష ముగిస్తాను.

మనిషి జ్ఞానానికి డిగ్రీలు కొంతవరకే ప్రమాణాలు. పి.జి చదివి తర్వాత జ్ఞానాభివృద్ధి మీద దృష్టి పెట్టిన డాక్టర్లూ ఉన్నారు. వైద్యశాస్త్రంలో ప్రాథమిక మైన డిగ్రీతోనే నిత్యవిద్యార్థిగా ఉంటూ ప్రజల్లో గొప్ప వైద్యులుగా పేరు తెచ్చుకొన్నవారూ వున్నారు. డాక్టర్లక్కూడా కొన్ని అపోహలుంటాయేమో!

పుస్తకసమీక్ష

నిద్ర

రచయిత : **డాక్టర్ పి.శ్రీనివాస తేజ**

సమీక్షకుడు : **డాక్టర్ కాశిదాసు పురుషోత్తం**

వెల : **రూ.100/-**

దొరుకు చోటు :


శ్రీమతి గౌరి ప్రియ,
24-2-151, శాంతినగర్, నెల్లూరు.

మంత్రిత్వం ఎవరికి?

● సిఎంతో రామనారాయణకున్న పేచీలతో ఆదాల వైపు త్రాసు మొగ్గేటట్లుంది.

ప్రభుత్వం మారిపోవడంతో జిల్లా మంత్రిత్వం కథ మొదటికి వచ్చింది. కొత్త మంత్రివర్గంలో నెల్లూరు జిల్లా నుంచి ఎవరికి స్థానం లభిస్తుందన్న చర్చ సహజంగానే ముందుకు వచ్చింది. నెల్లూరు జిల్లాలో కాంగ్రెస్ శాసనసభ్యులు నలుగురంటే నలుగురు మాత్రమే. వారిలో మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి జగన్ శిబిరంలో సిపాయిగా చేరిపోయాడు. తతిమా ముగ్గురిలో ఆనం సోదరులు ఒకే ఇంటివారు. ఇక మిగిలింది ఆదాల ప్రభాకర్‌రెడ్డి.

వైఎస్, రోశయ్య మంత్రివర్గంలో మంత్రిగా వున్న ఆనం రామనారాయణరెడ్డికి మళ్లీ ఛాన్స్ వస్తుందా రాదా అన్నది ఒక చర్చ. మామూలు పరిస్థితులలో అయితే జిల్లా నుంచి ఆయన ప్రాతినిధ్యం సహజంగానే జరిగిపోవాలి. కానీ ఇప్పుడు పరిస్థితులు అట్లా లేవు. గత కొంతకాలంగా, రామనారాయణరెడ్డి జిల్లా పెత్తనం నాదే అన్నట్లు వ్యవహరిస్తూ వస్తున్నాడు. కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి అండ చూసుకొని, నేదురుమల్లి జనార్దనరెడ్డి మీద కయ్యానికి కాలు దువ్వుతున్నాడు. అకారణంగా ఆయన మీద యుద్ధం ప్రకటించాడు. మాటలు కూడా లేని శత్రుత్వం పెంచుకొన్నాడు. ఆయన అన్న ఆనం వివేకానందరెడ్డి నోటి పొగరుతో అనరాని మాటలు అన్నాడు. కెవిపి



రామచంద్రరావు అప్పటి ముఖ్యమంత్రి రోశయ్యను కీలు బొమ్మగా ఆడిస్తుండడంతో, ఆ ప్రాభవం ఎల్లకాలం కొనసాగుతుందనే ధీమాతో ఈ రాజకీయ వ్యూహం పాటించాడు రామనారాయణరెడ్డి. ఒక దశలో, రోశయ్య మారితే ముఖ్యమంత్రి పదవి తమకే ఇప్పిస్తాడనేంతగా కెవిపి మీద నమ్మకం పెంచుకొన్నారు వారు. అయితే ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది. రాత్రికి రాత్రి కథ అడ్డం తిరిగింది. కిరణ్‌కుమార్ రెడ్డితో పూర్వకాలంలో ఆనం వారికి స్నేహం వున్న మాట నిజం. కొరవ 14వ పేజీలో





Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.